జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 10 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 94 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:46 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

**అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్**

న్యూఢిల్లీ,జూన్9(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు.

మిగతా1 2లో..

## ఓబుళాపురం మైనింగ్ కేసుపై హైకోర్టు విచారణ

**తదుపరి విచారణ నేటికి వాయిదా**
**శ్రీలక్ష్మి పాత్రపైనా నేడు మరోమారు విచారణ**

హైదరాబాద్,జూన్9(ప్రజాజ్యోతి): ఓబుళాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ

మిగతా 2లో..



## సీఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

హైదరాబాద్,జూన్9 : కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .

# అంతా సవ్యంగానే..

## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

**కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం**
**సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు**

- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్‌రావు వాగ్మూలం

**ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి**
**మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీష్‌రావు భేటీ**
**కమిషన్ విచారణ అంశాలపై ఇరువరి చర్చ**

హైదరాబాద్,జూన్9(ప్రజాజ్యోతి): మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ

మిగతా 2 లో..

# కూర్పుపై కసరత్తు



## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం

- అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం
- అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సీఎం

హైదరాబాద్,జూన్9(ప్రజాజ్యోతి): రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశు సంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్

మిగతా 2 లో..

మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం.

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

**భారీగా పెరిగిన పాస్ ధరలు**

హైదరాబాద్,జూన్9(ప్రజాజ్యోతి): ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం

మిగతా 12 లో..



## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది
సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి



సూర్యాపేట,జూన్9(ప్రజాజ్యోతి): గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి

మిగతా 12 లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు విచారణ

**విచారణను రికార్డు చేసిన సిట్ అధికారులు**
**ట్యాపింగ్‌తో సంబంధం లేదని ప్రభాకర్‌రావు వెల్లడి!?**

హైదరాబాద్,జూన్9(ప్రజాజ్యోతి): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును పోలీసులు ప్రశ్నించారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ చేపట్టారు. దాదాపు గంటన్నరగా ప్రభాకర్ రావును దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. విచారణ పక్రియను మొత్తాన్ని పోలీసులు వీడియో రికార్డింగ్ పెట్టారు. జూబ్లీహిల్స్

మిగతా 12 లో..

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్‌చేసిన నీచుడు
- ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబం కౌన్సిలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,జూన్9(ప్రజాజ్యోతి): మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్

మిగతా 2 లో..

## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీలు

- అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
- జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి
- కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు

హైదరాబాద్,జూన్9(ప్రజాజ్యోతి): అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్



మిగతా 12 లో..

## మోదీ 11ఏళ్ల పాలన స్వర్ణయుగం

**ఆర్థిక పునరుద్ధరణ, జాతీయ భద్రతకు పెద్దపీట**
**స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది**
**మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్9(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో

మిగతా 12 లో..

## కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్,జూన్9(ప్రజాజ్యోతి): భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన

మిగతా 12 లో..

## అసంతృప్తి జ్వాలలు

- మల్‌రెడ్డికి బుజ్జగింపులు
- పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు
- సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా
- నేడు బోధన్ బంద్‌కు పిలుపు



రంగారెడ్డి,జూన్9(ప్రజాజ్యోతి): మంత్రివర్గ విస్తరణలో చోటు- దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు

మిగతా 12 లో..

# సంపాదకీయం

## స్కూళ్లు తెరిచే వేళ నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫీజులు వసేలు చేసేసుకున్నాయి.లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పొరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవుతున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్‌అమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పొరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పొరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

# అంతా సవ్యంగానే..

మొదటిపేజీ తరువాయి..

కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంకు వెళ్లిన హరీష్ రావు.. కేసీఆర్‌ను కలిశారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, హరీష్ రావు ఇచ్చిన సమాధానాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు-



కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా సమాచారం. ఎల్లుండి కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసీఆర్ హాజరుకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ కూడా హాజరైనట్టు- సమాచారం. మరోవైపు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు సైతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో సమావేశం అయ్యారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ ముందు ఎమ్మెల్యే హరీశ్‌రావు విచారణ ముగిసింది. 40 నిమిషాల పాటు- విచారణ జరగగా.. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కమిషన్ మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి దానికి హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై ప్రధానంగా కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించినట్లు- తెలుస్తోంది. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్ రావు చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విచారణలో జూన్ 11న కేసీఆర్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. ప్రాజెక్టు ఆరంభం నుంచి తీసుకున్న నిర్ణయాలు, అంచనాలు, అనుబంధ అభివృద్ధి అంశాలపై పూర్తి వివరాలతో సమాధానం ఇచ్చేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్టు- తెలుస్తోంది.

## కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-oదని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

## ఓబుళాపురం మైనింగ్ కేసుపై హైకోర్టు విచారణ

మొదటిపేజీ తరువాయి..

కేసులో సిబిఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దోషులు గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. సిబిఐ కోర్టు తీర్పు యాంత్రికంగా ఉందని అందులో పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే సిబిఐ కోర్టు తీర్పు వెలువరించిందని కోర్టుకు వెల్లడించారు. కేసు విచా రణ సందర్భంలో గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మూడున్నరేళ్ల పాటు- జైలు శిక్ష అనుభవించినట్లు- వారి తరఫు న్యాయవాదులు కోర్టుకు చెప్పా రు. నేరాలకు పాల్పడినందుకే సిబిఐ కోర్టు శిక్ష వేసిందని సిబిఐ తరఫు న్యాయవాది వెల్లడించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదు పరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.ఓబులాపురం మైనింగ్ కేసులో ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మిపై తెలంగాణ హైకోర్టు మంగళవారం మరోసారి విచారణ చేపట్టనుంది. 2022లో సిబిఐ సమర్పించిన ఆధారాలు సరిపోవని పేర్కొంటూ తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై ఉన్న అభియోగాలను కొట్టివేసి, ఆమెను కేసు నుంచి డిశ్చా ర్జ్ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీం హైకోర్టు తీర్పును పక్కన పెట్టి, శ్రీలక్ష్మి పాత్రపై మూడు నెలల్లో విచారణ పూర్తి చేయాలని గత మేలో సిబిఐని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై మరోసారి మంగళవారం విచారణ చేపట్టనుంది. ఈ విచారణలో ఆమె నేర ప్రమేయం ఉందా? లేదా? అని నిర్ధారించి, సరైన ఆధారాలుంటే శిక్ష ఖరారు చేసే అవకాశం ఉంది.




## చెలరేగిన మావోయిస్టులు

రాయ్‌పూర్,జూన్9(ప్రజాజ్యోతి): వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. దోంద్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు. గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ- సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాం÷-రతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్యను శనివారం రాత్రి ఘోరంగా హత్య చేశారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు- తెలుస్తోంది. దాదాపు 15 మంది పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది. బస్తర్ డివిజన్‌లోని బస్తర్, బీజాపూర్, దంతెవాడ, కాంకేర్, కొండగావ్, నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయగలిగితే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేయొచ్చుననే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి -టైగర్ రిజర్వులో పార్టీ కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

# కూర్పుపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్థక,



యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.


### స్టాఫ్ సెలక్షన్ కమిషన్
(సదరన్ రీజియన్), చెన్నై

**సంక్షిప్త ప్రకటన**

**విషయం: సెలక్షన్ పోస్టులు, 2025 కింద వివిధ పోస్టులకు నియామకం.**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (SSC) భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలు/సంస్థలకు 2423 ఖాళీలతో (తాత్కాలికంగా) 365 కేటగిరీల పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBE) మోడ్‌లో **Phase XIII/2025/ Selection Posts** ఎంపిక పోస్టుల ద్వారా నియామకాలను నిర్వహిస్తుంది. అర్హత ప్రమాణాలు, నిబంధనలు & షరతులు మరియు దరఖాస్తు ఫార్మాట్ మొదలైన వాటితో పాటు వివరణాత్మక ప్రకటన కమిషన్ వెబ్‌సైట్ **ssc.gov.in** మరియు దక్షిణ ప్రాంతీయ కార్యాలయ వెబ్‌సైట్ **sscsr.gov.in**లో అందుబాటులో ఉంది.

2. పైన పేర్కొన్న ప్రకటనలో చెన్నైలోని SSC (దక్షిణ ప్రాంతం)కి సంబంధించి 138 ఖాళీలతో 38 కేటగిరీల పోస్టులు ఉన్నాయి. ఇందులో 20 గ్రాడ్యుయేట్ స్థాయి, 06 హయ్యర్ సెకండరీ స్థాయి మరియు 12 మెట్రిక్ స్థాయి పోస్టులు ఉన్నాయి.

3. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్‌కు అర్హత ఉన్న SC/ST/ESM/PwD (OH/HHNH/ఇతర) వర్గాల అభ్యర్థులకు మరియు మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది.

4. అర్హత కలిగిన అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్ ssc.gov.in ద్వారా 02.06.2025 నుండి 23.06.2025 వరకు (రాత్రి 23:00 గంటల వరకు) ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పరీక్ష తాత్కాలికంగా జూలై 24 నుండి ఆగస్టు 04, 2025 వరకు జరగనుంది.

**రీజినల్ డైరెక్టర్**
cbs 32203/11/0001/2526 **ఎస్ఎస్‌సి(ఎస్ఆర్), చెన్నై**

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 09 ప్రజాజ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఆసిఫాబాద్ పట్టణం బజారు వాడికి చెందిన సంగీత తనకు ఆశ కార్యకర్తగా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటి టౌన్ షిప్ కు చెందిన లక్కారపు కళావతి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు ఆసిఫాబాద్ మండలం కౌటగూడ గ్రామానికి చెందిన ఎడం లక్ష్మణ్ గత సంవత్సరం అగ్ని ప్రమాదంలో తన ఇల్లు ధ్వంసం అయినందున ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు దహేగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన పూజారి బాయక్క తాను సాగు చేసుకుంటున్న భూమికి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు బెజ్జూరు మండలం బారెగూడ గ్రామానికి చెందిన భీమ్ రావు తన తాత పేరిట గల భూమిని ఇతరులు అక్రమంగా పట్టా మార్చుకుంటున్నారని ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన జోస్నభి తాను ఒంటరి మహిళ అని తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ ఆర్థి సమర్పించారు తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన పోలె లింగయ్య తన పేరిట గల భూమిని తనకు తెలియకుండా పట్టా చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన సోనులే సంతోష్ బాబు తమ గ్రామంలో డిటిసిపి అనుమతులు లేకుండా వ్యవసాయ భూములను ఇండ్ల స్థలాలుగా విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన బండారి సత్యనారాయణ తమ తండ్రి పేరు మున్సిపల్ రికార్డులలో తప్పుగా నమోదయిందని సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అరులకు మొండి చేయి

**కడెం, జూన్ 9 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో అర్హులకు అన్యాయం జరుగు తుంది. అర్హులైన పేదలకు ఇ ళ్లు మంజూరు కాకపోవడంతో పేదలు నిరాశ చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే కడెం మండ లం లింగాపూర్ గ్రామనికి చెం దిన బొంగు చిన్న వెంకన్న ఇళ్లు భారీ వర్షాల కారణంగా పూర్తి గా కూలిపోయింది.

ఇతను ని రు పేద కుటుంబానికి చెందిన వ్యక్తి, రెక్కడితేగాని డొక్కాడని పరిస్థితి. ఇక్కడ ఉపాధి దొరక కపోవడంతో, గల్ఫ్ దేశమైన దుబాయ్ వెళ్లి వలస జీవిగా బతుకుతున్నాడు. ఆయన భా ర్య ఉమా, వాళ్ళ అమ్మా నాన్న ల ఇళ్లు కూలిపోవడంతో చేసే ది ఏమి లేక అదే గ్రామంలో ఇ త రుల ఇంటిలో అద్దెకు ఉం టున్నారు. ఆ సమయంలో ఉన్న అప్పటి తహసీల్దార్, ప్ర ముఖ రాజకీయ నాయకులు, అప్పటి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు ఇళ్లు కూలిపోయిన ప్ర దేశానికి చేరుకుని వారి కుటుం బ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం తరపున తప్పక ఆదుకుంటాం, ప్రభుత్వం నుండి ఇళ్లు ఇప్పిస్తాం అని హామీ ఇచ్చారు. అదే ఆశతో వేచి చూస్తున్న కుటుంబ సభ్యులు ఇటీవల పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్న కాంగ్రెస్ ప్ర భుత్వంపై ఆశతో బొంగు వెంక న్న, భార్య బొంగు ఉమ ఇంది రమ్మ ఇళ్లుకు దరఖాస్తు చేసు కుంది. వారి పేరు ఆన్లైన్ లో కని పిస్తున్నా, గ్రామంలో నీ ఇం దిరమ్మ కమిటీ వారికి, కాంగ్రెస్ నాయకులకు, పంచాయతీ అ ధికారులకు ఇవేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటా యిం చలేదు.



### అనర్హులకు పెద్ద పీట ఇళ్ల మంజూరులో అక్రమాలు

ప్రజా ప్రభుత్వంలో ని రుపేదలైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి అని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జి ల్లా కలెక్టర్ అంటున్న కూడా, ఆచరణలో మాత్రం ఎక్కడ క నిపించడం లేదు. గ్రామ స్థా యిలో ఆది కనపడటం లేదని అర్హులైన వారు వాపోతున్నా రు. ఇకనైనా అధికారులు, ఎ మ్మెల్యే స్పందించి అర్హులైన త మకు ఇందిరమ్మ ఇళ్లు కేటా యించాలి అని బొంగు ఉమ ప్ర భుత్వాన్ని, అధికారులకు విజ్ఞ ప్తి చేశారు.

**ఆశలు వదులుకుంటున్న నిరుపేదలు :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంది రమ్మ ఇళ్లు వస్తాయని ఆశపడ్డ నిరుపేదలకు పరిస్థితులు చూ సి నిరాశ చెందుతున్నారు. సొం తింటి కలను సాకారం చేసు కుందామంటే కాంగ్రెస్ ప్రభు త్వం లో సాధ్యమయ్యేలా లేద ని పేదలు నిట్టూరుస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో పైసలు లేనిదే పనులు కావడం లేదంటున్నారు. తొలుత నే డ బ్బులు గుంజుతున్న నాయకు లు ఇళ్లు పూర్తి అయ్యేసరికి ఎన్ని డబ్బులు గుంజుతారో నని పేదలు జంకుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విషయంలో ప్రభుత్వ అధి కారులు గ్రామ స్థాయిలో విఫ లం అవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పుకుంటున్నారు పలువురు.

# ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కృషి



### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 09 ప్రజాజ్యోతి :** ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.

సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు విద్య శాఖ కమిషనర్ యోగితా రాణి పంచాయితీ రాజ్ కమిషనర్ లోకేష్ సెర్ప్ సిఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పథకం ద్వారా చేపట్టే కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మహిళా శక్తి భవనాల నిర్మాణాలకు స్థలాలను ఎంపిక చేసి పనులు ప్రారంభించి నవంబర్ 30వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో జరిగే విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠశాలల పునః ప్రారంభం ఈ నెల 12వ నాటికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణకు స్థలాలు ఎంపిక చేసి ఆయిల్ కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలని తెలిపారు. పాఠశాలల పున ప్రారంభంలోపే విద్యార్థులకు పాఠ్యపుస్త కాలు, ఏకరూప దుస్తులు సరఫరా చేయాలని తెలిపారు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి వారికి పోషక ఆహారం అందించాలని గర్భిణీలు బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్లతో పాఠశాలల పున ప్రారంభం, అదే రోజు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 45 వేల 293 యూనిఫామ్ లకు గాను 36 వేల యూనిఫామ్ లను సిద్ధం చేయడం జరిగిందని, మిగతా 9 వేల యూనిఫామ్ లను 3 రోజులలో పూర్తిచేసి పాఠశాలల పునః ప్రారంభం రోజున విద్యార్థులకు అందిస్తామని తెలిపారు జిల్లా కేంద్రంలో మహిళా శక్తి భవనం కొరకు స్థలాన్ని ఎంపిక చేసి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు ఆసిఫాబాద్ కాగజ్ నగర్ పట్టణాలలో స్థలాన్ని ఎంపిక చేసి భారత్ పెట్రోలియం కంపెనీతో త్వరలో ఒప్పందం పూర్తి చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి విద్యాశాఖ అధికారులు డి.పి.ఎం.లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పడాల లక్ష్మీనారాయణ



**ఖానాపూర్ జూన్ 9 (ప్రజాజ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధనవాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి ఆయా గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేయడాన్ని వార్త కథ నాలుగు రాసిన ఎడిటర్ రహిమాన్ పై అక్రమ కేసు బనాయించడం అమానుషమని నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రెస్ అధ్యక్షుడు పడాల లక్ష్మీనారాయణ అన్నారు ఈ మేరకు సోమవారం తాసిల్దార్ సుజాతకు వినతిపత్రం ప్రెస్ క్లబ్ తరఫున సమర్పించారు. జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై కేసుల్ని ఎత్తివేయాలని అన్నారు కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పడాల లక్ష్మీనారాయణ కోమటిపల్లి వేణుగోపాల్ సమన్వయకర్త మంత్ర రాజ్యం దేవేందర్ దాత్రిక లక్ష్మణ్ అమంద శంకర్ దండు సతీష్ గంగాధర్ ఫణీంద్రలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్

# ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 09 ప్రజాజ్యోతి :** పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను ఈ నెల 25వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుండి అదనపు ఎలక్ట్రాన్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులతో ఓటరు జాబితా సవరణ బూత్ స్థాయి అధికారుల నియామకం గుర్తింపు కార్డుల జారి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. 1వేయి 200 ఓటరు దాటిన పోలింగ్ కేంద్రాలలో సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కొరకు అవసరమైన భవనం ప్రదేశం, బూత్ స్థాయి అధికారుల నియామక ప్రక్రియను ఈ నెల 25వ తేదీలోగా పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే ఓటరు జాబితా సవరణ కొరకు చేపట్టవలసిన ప్రక్రియ పూర్తి చేయాలని, బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు జారీ పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రం లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజో త్సవ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 1200 మంది ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 30 వరకు ఉన్నాయని, రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 2 నియోజకవర్గాలలో 678 బూత్ స్థాయి అధి కారులు పనిచేస్తున్నారని, 68 మంది బూత్ స్థాయి అధికారుల సూపర్వై జర్లు పని చేస్తున్నారని తెలిపారు మిగతా అధికారుల ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామని బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. వచ్చే ఓటరు జాబితా సవరణ కొరకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేస్తామని తెలిపారు కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్ఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూన్ 9 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ప్రతి పేద వాడి కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు సోమవారం ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ (బి) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. పేదోడి సొంతింటి కలలను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పాటు పడుతోందని అన్నారు. మనిషి తన జీవితంలో ఇల్లయినా కట్టి చూడాలి లేదంటే పెళ్ళి చేసి చూడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈశ్వర్ నగర్ నుండి గొట్టి గ్రామం వరకు రోడ్డు రెనివల్ కోసం కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభమైతాయన్నారు. గ్రామాల్లో త్రాగు నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని, బోర్ వెల్ వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 9 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి మండలం దోడందా గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్రం ప్రభాస్ తండ్రి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జహీర్,మాజీ మండల అధ్యక్షుడు సోమోరే నాగో రావు, ఆదివాసి నాయకుడు వెంకట్, కాంగ్రెస్ నాయకులు సోన్ కాంబ్లే జితేందర్, కాంబ్లే బాపురావు, తుమ్రం ధాను, దూదిరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

### – మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావు

**జైనూర్ జూన్ 09 (ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా మండల కేంద్రంలోని డబ్బులి గ్రామంలో సోమవారం భూభారతి చట్టాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మార్కెట్ కమిటీ చైర్మన్ కూడుమిత విశ్వనాథరావు అన్నారు అనంతరం అపరిష్కృతంగా వున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేపట్టిందని చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అవగాహనపై గ్రామా గ్రామాన సదస్సులు ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి దరఖాస్తులు చేపట్టడం జరుగుతున్నది. అందులో భాగంగా జైనూర్ మండలంలోని దాబోలి గ్రామ సదస్సు జరిపారు. సదస్సులో చైర్మన్ పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణి పేరుతొ రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్న విషయాన్నీ గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి ని ప్రవేశపెట్టిందని భూములకు సంబందించిన వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంజ అని అన్నారు. భూ భారతి పోర్టల్ ను రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ కుడుమేత విశ్వనాథరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల ఎంఆర్ఓఆర్ఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర నగర్ కాలనీ ప్రభుత్వ స్థలాల పట్టాలు ఇవ్వాలి

### – ప్రజావాణిలో దరఖాస్తులు



**ఖానాపూర్ జూన్ 9(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని ఇంద్రానగర్ గంగపుత్ర కాలనీ ఐదో వార్డులో 40 ఏళ్ల క్రితం ప్రభుత్వ స్థలాలు పాట్లుగా ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చారు అప్పటి నుండి ఆ కాలనీవాసులకు రేషన్ కార్డ్ ఆధార్ కార్డ్ విద్యుత్ మీటర్ ఓటర్ ఐడి కార్డ్ ఇంటి నం బర్లుతో పాటు ఇండ్ల టెక్స్‌లు సైతం చెల్లించారు 40 ఏళ్ళుగా లేని సమ స్యలు మున్సిపల్ అధికారులు పట్టా పేపర్లతో పాటు లింక్ డాక్యుమెంట్స్ ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి తమకు పట్టాలు ఇవ్వలేదని దశాబ్దాలు గడిచిపోయిన ఇప్పుడు ఎలా దొరుకుతాయి అన్నా కాని ఆఫ్లైన్ చేసి ఆన్లైన్లో ఇండ్ల వివరాల్ని క్రొ డికరిస్తామంటూతమను ఇబ్బంది పెడుతున్నార న్నారు గ్రామపంచాయతీ మేజర్ పంచాయతీతో పాటు నాలుగేళ్ల క్రితం మున్సిపాలి టీగా మా రిన ట్యాక్స్ రిసీట్లు ఉన్నాయన్నారు. ఇల్లు టెక్సుల రసీదులు ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డు రేషన్ కార్డు తప్ప తమకు పట్టకు సంబంధించిన పత్రాలు లేవని సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పట్టాలి ఇవ్వాలంటూ వినతిపత్రం కలెక్టర్ అభిలాష అభినవ్ లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గడ్డమీద రవి కాశి వేణి ప్రశాంత్ కొండవీని రాము ప్రవీణ్ ప్రణయ్ సాయిరాం పాల్గొన్నారు.

## మోదీ పాలన ఓ స్వర్ణ యుగం

### – బీజేపీ జిల్లా నాయకులు జక్కుల సత్తయ్య యాదవ్



**ఖానాపూర్ జూన్ 9(ప్రజాజ్యోతి) :** ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వ 11 ఏళ్ల పాల ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక 'స్వర్ణయుగం' అని బీజేపీ జిల్లా నాయకులు జక్కుల సత్తయ్య అన్నారు సోమవారం ఖానాపూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోదీ 11 ఏళ్ల స్వపరిపాలన,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ మాట్లాడుతు ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలో భారత్ అభివృద్ధి, స్వావలంన వైపు వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్–1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. "నాయకత్వం స్పష్టంగా ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు– సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోదీ ప్రభుత్వం నిరూపించిందని జక్కుల సత్తన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మహిళా మోర్చా నాయకురాలు బొప్పరపు సత్యవతి, జిల్లా నాయకులు నాయిని సంతోష్,మదిరే శ్రీనివాస్, సీనియర్ నాయకులు పడిగేల అశోక్, అనిల్, కోమటి రాజేశ్వర్, పట్టణ కార్యవర్గ సభ్యులు జెట్టి సురేందర్,మదసు మురళీ, అసం సాయి, దానిపెల్లి సుధాకర్,సందుపట్ల శ్రావణ్ కత్తుల శ్రీకాంత్, దుర్గి అజయ్, పంబల ప్రశాంత్, బొండిగళ్ల సుమంత్, అన్నపెన్న రాజశేఖర్, గోదాపురం సుధాకర్ ముద్దం రాము, పరమేశ్వర్గౌడ్ ఎడ్ల రాజేశ్వర్,నరవేణి సాయి, మెకానిక్ నవీన్, కుమార్,జంగాల రాజేందర్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీహరికి శుభాకాంక్షలు

– కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం
– రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్



**దేవరకద్ర జూన్ 9 ప్రజా జ్యోతి** గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఆటు పోట్లకు ఎదురొడ్డి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పటికీ పార్టీని వీడక ,మరోవైపు పార్టీని బలోపేతం చేస్తూ తన వెంట ఉండే కార్యకర్తలకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ ఒక పర్యాయం మక్తల్ సర్పంచ్ గా , రెండోసారి మక్తల్ జడ్పిటిసిగా గెలుపొంది మక్తల్ పట్టణంతోపాటు నియోజకవర్గంలో సైతం క్యాడర్ ను బలోపేతం చేస్తూ బీసీ బిడ్డగా ఇటు కార్యకర్తల్లో, అటు ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొని 2023 ఎన్నికల్లో మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరి కష్టానికి దక్కిన ఫలితమే మంత్రి పదవి అని టి సి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఆయన సోమవారము ప్రజా జ్యోతి న్యూస్ తో మాట్లాడుతూ మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం సైతం బడుగు బలహీన వర్గాలకు అధికారంలో సముచిత స్థానం కల్పించడాన్ని యావత్ తెలంగాణ బీసీ సమాజం కాంగ్రెస్ నాయకత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ, రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా స్థాయిలో డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో పాటు ప్రజలలో నమ్మకాన్ని పదిలపరుచుకుంటున్నారు అని ఈ సందర్భంగా తెలిపారు. వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి వైస్ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి టిసి శ్రీనివాస్ ముదిరాజ్ ముందుగా వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అధునాతన హంగులతో వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 9:** అధునాతన హంగులతో వెజ్. నాన్ వెజ్ మార్కెట్ నిర్మిస్తున్నామనఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని పాతతోట (మొండి గేరి) ప్రాంతంలో రెండు కోట్ల రూపాయల బదిలీ నిధులుతో నూతనంగా నిర్మించనున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. అధునాతన వసతులతో కూడిన వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్. సిజె బెనహార్.నాయకులు చిన్న ప్రశాంత్. పాషా. అంజద్.ఉమర్.లక్ష్మణ్ నాయక్.లీడర్ రఘు, అజ్మత్ అలి.మోయీజ్. అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

– తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్‌టియు, (అనుబంధం) ఆధ్వర్యంలో డిపిఓకి వినతిపత్రం అందజేసిన ఐఎఫ్టియు, జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్




**జూన్ 9 గద్వాల (ప్రజా జ్యోతి)** ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూ.. గద్వాల జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 5 నుండి 6 నెలల వరకు గ్రామపంచాయతీ వర్కర్స్ జీతాలు రావడం లేదు అని అన్నారు.గ్రామాభివృద్ధిని కోరుకునే కార్మికులకు నెలనెలా వేతనాలు రాకపోవడం సిగ్గుచేటు అనిఅన్నారు. అంతేగాక ఎస్ టి ఓ లు పంపిణీ చేసిన చెక్కులకు డబ్బులు లేక వర్కర్స్ అకౌంట్లో డబ్బులు జమ కావడం లేదు అని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ 45 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉన్న లిస్టులో పేరు లేనందుకు జీతాలు ఇవ్వం అని సెక్రెటరీ చెప్తున్నారు తెలియజేశారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి గ్రామపంచాయతీ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో. పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, కార్యదర్శి హరీష్ , గంజిపేట కోళ్ల అంజి , మద్దిలేటి, మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యోగసన పోటీలలో అవకాశం రావడం అదృష్టం

– లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ తెప్ప శ్రీనివాస్




**నాగర్ కర్నూల్ – జూన్ 09 ప్రజా జ్యోతి** యోగ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వెస్ట్ బెంగాల్ ల్లోని కంచరపార మా శారదా యోగ శిక్షలాయా అధ్యారంలో 35వ, ఆల్ ఇండియా యోగసన ఛాంపియన్ షిప్ ను జూన్ 6 నుండి 8వ, తేదీ వరకు ఘనంగా నిర్వహించారు.ఈ యోగ ఛాంపియన్ షిప్ కి 12 రాష్టాల నుండి 2000 వేల మంది పాల్గొనగా మన తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ యోగ కల్చర్ అసోసియేషన్ తరుపున 20 సభ్యులు పాల్గొని ప్రతిభను కనబరిచారు.ఈ యోగసనలో వయస్సు ప్రకారం యోగ పోటీలు నిర్వహించడం జరిగింది, దీనిలో భాగంగా 40 సంవత్సరాలనుండి 55 సంవత్సరాల విభాగంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీనివాస్ పాల్గొని యోగ ఆసనాలతో జాతీయ స్థాయిలో తన ప్రతిభ కనబరిచి నందుకు అప్రియేషన్ సర్టిఫికెట్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కోటేశ్వర్ రావు (%ూ=జఖీ%) చేతుల మీదుగా అందచేయడం జరిగింది.ఈ సందర్బంగా లయన్ తెప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ ఆల్ ఇండియా జాతీయ స్థాయిలో యోగ పోటీలో అవకాశం రావడం నా అదృష్టం గా భవిస్తున్నానన్నారు. యోగ అనేది ఒక శక్తి వంతమైన మైండ్‌ఫుల్ నెస్ సాధన అని,యోగ ఒత్తిడిని దగ్గించి ప్రశాంతంగా ఉండేవిధంగా చేస్తూ ఆరోగ్యవంతమైన జీవితానకి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. దైనందిన జీవితములో ప్రతి రోజు అరగంట యోగ కి కేటాయించాడముతొ ఆరోగ్య కరమైన జీవితం గడపవచ్చని అన్నారు.

# కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం



**మల్దకల్ జూన్ 9(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా సోమవారం పెద్దొడ్డి, మల్దకల్ గ్రామాలలో 6వ,తరగతి విద్యార్థిని, విద్యార్థుల ప్రవేశాల కొరకు వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత,కమిటీ సభ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శుభ, వరలక్ష్మి, రమణమ్మ, జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, ప్రదీప్, లోకేశ్వరి, మంజుల సాయి, మాధవీలత, అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్
– ప్రజావాణిలో 52 దరఖాస్తుల స్వీకరణ



**గద్వాల జూన్09(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావులతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో మొత్తం 52 దరఖాస్తులు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 32 ఫిర్యాదులు

– ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్09:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

– జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్09:** నారాయణపేట జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు,ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

# మైసమ్మ ఆలయానికి భారీ ఆదాయం

**నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని పెద్ద కొత్తపల్లి మండల పరిధిలో గల నాయనోనిపల్లి మైసమ్మ ఆలయానికి భక్తులు అధికంగా హాజరయ్యారని అర్చకులు అష్టకళ రామేశ్వర శర్మ తెలిపారు. మైసమ్మ దీవెనలకు,దర్శనానికి ఏపీ,కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చారని గత ఆదివారం భక్తుల ద్వారా హుండీ ఆదాయం రూ.1,51588 లు,టికెట్ల ద్వారా రూ.88,500 లు మొత్తం రూ.2,40,100 ఆదాయం సమకూరిందని అన్నారు.



# దేవాలయంలో భక్తులు అన్నదానం



**దేవరకద్ర జూన్ 9 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన సంత గుత్తేదారు లు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది వారు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో జోరుగా భూభారతి రెవెన్యూ సదస్సులు

**దేవరకద్ర జూన్ 9 ప్రజా జ్యోతి** గ్రామాలలో భూ భారతి పై రెవెన్యూ సదస్సులు జోరుగా కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని డోకూరు, నాగారం గ్రామాలలో సోమవారం అధికారులు భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు కూడా భూములకు సంబంధించి అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వము భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ కృష్ణయ్య, ఉప తాహసిల్దార్ దీపిక, ఆర్ ఐ శరత్ నాయక్,ఎన్నికల అధికారి స్వప్న భక్తరాజు రామకృష్ణారెడ్డి శీను విక్రమ్ శివ రెవెన్యూ సిబ్బంది వారు రైతులు నాయకులు పాల్గొన్నారు.

# నేటి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పర్యటన వివరాలు

**నాగర్ కర్నూల్,జూన్ 09 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మంగళవారం నియోజకవర్గంలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు.ఉదయం 11.30 గంటలకు తిమ్మాజీపేట మండల కేంద్రం లోని %గ్లానూ% పాఠశాల గ్రౌండ్ లో తిమ్మాజీపేట మండలానికి సంభందించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు పంపిణి చేస్తారు.మధ్యాహ్నం 03.00 గంటలకు నాగర్ కర్నూల్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగర్ కర్నూల్ మండలానికి సంభందించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బంది సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనాల్సిందిగా కోరారు.

# గుండుమాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల



**గుండుమాల్ ప్రతినిధి 09 జూన్ 2025(ప్రజా జ్యోతి ).** కోస్గి మండలం నుండి విడిపోయి నూతనంగా ఏర్పాటైనా గుండుమాల్ మండలం కేంద్రం లో ఈ విద్యా సంవత్సరం (2025–26) నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉన్న కోర్సుల గురించి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నాణ్యమైన విద్య గురించి అధ్యాపకులు బి. నరసింహ రెడ్డి మరియు టి. కొండయ్య గుండుమాల్, ముదిరెడ్డిపల్లి, అంలికుంట్ల, భోగారం మరియు భక్తిమల్ల గ్రామాలలో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేసారు.

# ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం

– పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనందిద్దాం
– ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అజయ్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 09 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం మురహరి దొడ్డి



గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ సందర్శన మరియు 5 సంవత్సరాలు పూర్తయిన విద్యార్థుల ఇంటింటి ప్రచారంలో భాగంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ బడులలోనే పిల్లలను చేర్పించేలా వారితో మాట్లాడి, ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులపై పూర్తి నమ్మకం ఉంచి మీ పిల్లలను చేర్పించి, వారి ప్రగతిని మెరుగుపరుచుటలో ఉపాధ్యాయుల కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యం.ఆర్. అజయ్ మరియు ఉపాధ్యాయులు విద్యా వాలంటీర్ శ్ లక్ష్మి,అంగన్వాడి టీచర్ జయంతి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పేరుతో కాంగ్రెస్ మోసం

**- అయోమయంలో దరఖాస్తుదారులు - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కండె సుధాకర్**



**భీమదేవరపల్లి జూన్ 9 ప్రజాజ్యోతి :** మో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాజీవ్ వికాసం యువ పథకం ప్రవేశపెట్టి ఈ పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని భీమదేవరపపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కండె సుధాకర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో రూ.యాభై నుండి లక్ష రూపాయలు వరకు రుణాలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో, రూ.రెండు లక్షల నుండి నాలుగు లక్షల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అయోమయంలో పడ్డారని వారికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు రుణ పత్రాలు అందజేస్తామని చెప్పి చివరి నిమిషంలో వాయిదా వేయడం పట్ల అసలు ఈ పథకం అమలవుతుందో కాదోనని దీనిపై ఆశలు పెట్టుకున్న యువకులు నిరాశకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరిట అడ్డగోలు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 420 హామీలు ఇచ్చి,అవి ఆచరణలో పెట్టకుండా రాజీవ్ యువ వికాసం పేరిట నిరుద్యోగ యువతకు ఆశలు కల్పించి ఇవాళ యాభై నుంచి లక్షలోపు యూనిట్లకు మాత్రం మే మంజూరు అవుతాయని చెప్పడం సిగ్గుచేటన్నారు. యాభై వేలకు లక్ష రూపాయలకు ఏ ఉపాధి వ్యాపారం చేయగలుగుతారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మీరు మాత్రం లక్షల్లో, కోట్లలో వ్యాపారాలు చేయొచ్చు కానీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ దళిత నిమ్న వర్గాల జాతులకు చెందినవారు యాభై వేలు,లక్ష రూపాయల లోపు బిజినెస్ పెట్టుకుంటే ఎలా ఉపాధి అవుతుందో సమాధానం చెప్పాలన్నారు. అది కూడా నత్త నడకలో సాగుతుందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం అది ఎప్పటికీ పూర్తి అవుతుందో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు లక్షల వరకు రుణాలను యువతకు అందించాలని డిమాండ్ చేశారు. ఆ యూనిట్లను బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ఉపాధి కోసం దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులకు జమ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఇబ్బందులు పడుతున్న ముల్కనూర్ బస్టాండ్‌లోని టెండర్ దారులు





**భీమదేవరపల్లి జూన్ 9 ప్రజా జ్యోతి :** ముల్కనూర్ బస్టాండ్ ప్రాంగణంలోని ఖాళీ స్థలాల్లో ఆర్టీసీ అధికారులు టెండర్లు నిర్వహించగా స్థానిక నిరుద్యోగులు పలువురు రూములు తీసుకోగా ప్రస్తుతం అట్టి టెండర్లను ఆర్టీసీ విరమించుకున్నట్లు సమాచారంతో వినియోదారులు లబోదిబోమంటున్నారు. మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ ప్రాంగణం లోని ఖాళీ స్థలాల్లో 2024 నవంబర్ లో కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని ముల్కనూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో 18 షాపులకు గాను ఓపెన్ టెండర్ల ద్వారా అద్దె నిర్ణయించి టెండర్లు కాలపరిమితి 2025 ఏప్రిల్ 1,2030 మార్చి31 వరకు ఇవ్వడం జరిగినది. ఈ షాపులను దక్కించుకున్న టెండర్ దారులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అడ్వాన్సుగా 9 లక్షలపైగా రూపాయలు చెల్లించడం జరిగినది. ఇప్పటికీ రెండు నెలలుగా అద్దె కూడా ఆర్టీసీకి చెల్లించడం జరుగుతుంది. ఆర్టీసీ సివిల్ ఇంజనీర్స్ వారు ఇచ్చిన కొలతల ప్రకారం ముల్కనూర్ బస్టాండ్ లో 18 షాపులకు స్థలం కేటాయించారు. ఆర్టీసీ ఇచ్చిన నిబంధన ప్రకారం అద్దె రూములు నిర్మించడం జరుగుతుంది.కానీ గత రెండు నెలల క్రితం హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న ముల్కనూర్ బస్ స్టేషన్ హనుమకొండ ఆర్టీసీ బస్ డిపో పరిధిలోకి మారడంతో ముల్కనూర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో టెండర్ ద్వారా వచ్చిన 18 షాపులకు నీరు, కరెంటు, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వారు ఏ డిపో మేనేజర్‌కి వారి సమస్య ఎవరికీ చెప్పాలో అర్థం కాక అయోమయంలో పడుతున్నారు. ముల్కనూర్ బస్టాండ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో ఉన్నా, ఆర్టీసీ అధికారులు ఈ సమస్య పరిష్కారం చేయడం లేదని, మంత్రి స్వయంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని టెండర్ ద్వారా షాపులు పొందిన వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా మా సమస్యను త్వరగా పరిష్కరించాలని టెండర్ల ద్వారా వచ్చిన షాప్ యజమానులు గౌడ బాలాజీ, గౌడ చంద్రబాబు, ఎర్రోజు రమణాచారి, గంప రమేష్, గజ్జల రమేష్, పోగుల శ్రీకాంత్, శనిగరపు సదానందం,గుడి కందుల రాజేందర్, గుడికందుల భద్రయ్య, శనిగరపు సదానందం, తాళ్ల పెల్లి శ్రీనివాస్, సుధీర్, బైరి రాజు, వంగ శ్రీనివాస్ లు కోరుతున్నారు.

# యూరియా వాడకాన్ని తగ్గించాలి పర్యావరణాన్ని కాపాడాలి

**వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి**





**రాయపర్తి, జూన్ 9, ప్రజా జ్యోతి :** మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా సోమవారం రాయపర్తి మండలంలోని కాట్రపెల్లి మరియు బూరన్ పల్లె, మైలారం, మురిపిరాల, తిరుమలయిపల్లి, గన్నరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో డా. శ్రీధర్ మెట్ట పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త ముఖ్య అతిథిగా పాల్గొని వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్లు మరియు చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ కేంద్రీయ మరియు స్టేట్ ప్రభుత్వ పథకాలు, ఎండా బీడు భూముల్లో సాగు చేయదగిన పంటలు, నీరు తక్కువ ఉన్న భూముల్లలో నీటి కుంటల ప్రాముఖ్యత, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సేద్యం ద్వారా నీటి సమర్థవంతమైన వినియోగం గురించి వివరించారు. అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు. కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు వికసిత్ కృషి సంకల్ప్ యాత్ర యొక్క ముఖ్య లక్ష్యాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగించారు. అలాగే ఖరీఫ్ సీజన్‌లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి రకాల వివరాలతో పాటు, శాస్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు అనంతరం పంట మార్పిడి తోనే నేల మరియు నీటి సంరక్షణ అనే నినాదంతో-కాట్రపల్లి, మురిపిరాల గ్రామలలో డా"హరి కృష్ణ, గోపిక, భార్గవి, అర్చన, వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి 6 అంశాల పైన ఉద్దేశించి, ముఖ్యంగా మాట్లడటం జరిగింది. వాటిలో ముఖ్యంగా యూరియాని తగ్గించి వాడటం పంట మార్పిడి విధానం, చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకత, రసీదులను భద్ర పర్చడం, అంశాలపై చర్చించారు. యూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్ల తత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా ఇతర పోషకాలను పంట తీసు కోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతా వరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరు ధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు. నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50-60% నీటిని సంరక్షించుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక కిలో వరినీ ఉత్పత్తి చేయడానికి అత్యధికంగా 3000 లీటర్ల నీటిని వినియోగిస్తున్నామని మరియు ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చు. విపత్కర సమయంలో నష్టం వాటిల్లితే ప్రభుత్వాలు ఇచ్చేటువంటి భీమా సాయం పొందాడానికై రసీదులను భద్రపర్చు కోవాలనీ శాస్త్ర వేత్తలు రైతుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మానికి 'హాజరైన మండల విస్తరణ వ్యవసాయ అధికారి క్రాంతి కుమార్, మనస్విని గారు మాట్లడుతూ తొలకరి వర్షాలకు జీలుగ, మరియు పెసర్లు, వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడ%ళి% వలన నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అశుతోష్ మరియు ఆరతి అధిక సాంద్రత పత్తి సాగు పైన రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తమకు ఉన్న సమస్యలను వివరించి శాస్త్రవేత్తల సూచనలను తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బడి ఇడు పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి




**వరంగల్ తూర్పు జూన్ 09 ప్రజాజ్యోతి :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 35వ డివిజన్ శివనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర స్వామి ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం ఏసీరెడ్డి నగర్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ టిపి సి సి రాష్ట్రకార్యదర్శి,ఇండిపెండెంట్ కార్పొరేటర్ కంటెస్టేడ్ కాండిడేట్ మెరుగు ఆశోక్ రేణిగుంట్ల శివ 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గడ్డం రవి 35వ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సంగి ఎలంధర్ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు, రాజేందర్ స్థానిక నాయకులు,సోమన్న, పుల్లయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన నాణ్యమైన విద్యానందిస్తారని, ప్రభుత్వ పాఠశాలలోనే మంచి క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన బోధన చేస్తారని కాబట్టి తల్లిదండ్రులు అందరు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరడం జరిగింది. స్థానిక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలే జీవితంలో చక్కగా స్థిరపడతారని తీయజేశారు. ప్రధానోపాధ్యాయులు నరేంద్ర స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విలువైన విద్య దొరుకుతుందని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వ్యక్తులు సమాజంలో ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని కాబట్టి ఉన్నతమైన స్థానానికి ఎదగాలనుకునే వారు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపాలని తల్లిదండ్రులను అభ్యర్థించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు ఐ ఐ ఐ టి బాసర లాంటి ఉన్నత విద్యా సంస్థల్లో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని, ప్రభుత్వ బడులలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులై, పోటీ పరీక్షలలో నెగ్గిన నిష్ణాతులైన వాళ్లే బోధిస్తారని, విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు బాధ్యతగా ఉంటారని తెలిపారు. తమ పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను పిటియమ్ లాంటి సమావేశల్లో ఏమైనా సందేహాలు ఉంటే అడగవచ్చని స్పష్టం చేశారు. స్థానిక సీనియర్ నాకులు అశోక్



మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, వారానికి మూడు సార్లు కోడిగుడ్డుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతో ఎ - ఐ టెక్నాలజీతో కూడిన కంప్యూటర్ విద్యను కూడా ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తున్నట్లు, అన్ని తరగతులకు ఐ ఎఫ్ పి టి వి ల ద్వారా డిజిటల్ విద్య అందిస్తున్నారని, ఇలాంటి నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంతే కాకుండా పాఠశాలకు తన సొంత పారితోశికముతో సి సి కెమెరాలు మరియు కిచెన్ షెడ్డు ఏర్పాటు చేస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయ బృందం తిరుపతి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవరాజు, అంజయ్య, నరేందర్, సంపత్, రంగాచారి, కవిత, స్వప్న, సుహాసిని, ధనలక్ష్మి, భవాని, ప్రకాష్, కిరణ్మయి మరియు విద్యార్తిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్ ఎం ఆర్ కార్మికులకు వేతనాలు పెంచాలి

**ఏఐసిటీ యు జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్ డిమాండ్**

**నర్సంపేట, జూన్ 9 (ప్రజాజ్యోతి) :** ఎన్ఎంఆర్ బేస్ కింద వివిధ కేటగిరీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ 9 -6 -2025 రోజున అసిస్టెంట్ కమిషనర్ కు లేబర్ ఆఫీసులో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలను పరిగణలోకి తీసుకొని అనేక సమస్యలతో సతమవుతున్న కార్మికులకు వేతనాలు వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏం చంద్రమోహన్, నరేందర్ జి శ్రీనివాస్,రామ్ రెడ్డి శ్రీధర్, ఉపేంద్ర, సరిత, భారతి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# అరులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు

**- ముగ్గుపోసే కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**



**హసన్ పర్తి, జూన్ -09(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఇళ్ల స్థలాలలో ఈరోజు ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి, పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్ల తిరుపతి, హసన్ పర్తి బీసీ సెల్ అధ్యక్షులు నక్క రవి, హసన్ పర్తి మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అన్వర్ ఖాన్, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజిరెడ్డి, నాగారం బీసీ సెల్ అధ్యక్షులు మాదం దేవేందర్, నాగారం గ్రామ పార్టీ బూత్ లీడర్ మల్లాడి లింగారెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి తోట రమేష్, నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సందరాజు, సంతోష్, బండారి మొగిలి కుక్కముడి కుమార్, బైరి సునీల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీఆరెస్ పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఇవ్వలేదు..!

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదవరెడ్డి**

**- తిమ్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసి భూమి పూజా చేసిన నాయకులు**



**సంగెం, జూన్ 09 (ప్రజాజ్యోతి) :** ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదవరెడ్డి మండల నాయకులు కంధగట్ల నరహరి అన్నారు. సోమవారం రోజున మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దబ్బేట సారంగంతో కలిసి ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసి,భూమి పూజా చేసి ప్రొసిడింగ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు,ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం మోసపూరితమైన హామీలు,కళ్లబొల్లి మాటలతో ప్రజలను మోసగించిందని,పథకాల పేరిట ఇష్టానుసారంగా రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే విడతల వారిగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి,నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. అరులైన ప్రతీ ఒక్కరికి తప్పకుండా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి పాషా,కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు,మాజీ సర్పంచులు మాదినేని రాంరెడ్డి,బోల్లబోయిన కిషోర్ యాదవ్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుంకరి శ్రావణి,యూత్ అధ్యక్షులు ఉడుత అనిల్ యాదవ్,ఉపాధ్యక్షులు దబ్బేట రాజు,గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కాగితాల ధర్మయ్య,పోశాల ప్రభాకర్,దబ్బుట యాకయ్య,తోట వీరన్న,పోలబోయిన రాజు,దబ్బుట యాదగిరి,పసునూరి బాష,అడ్డగట్ల రమేష్,నీలం రాజు,తదితరులు పాల్గొన్నారు

# వివాహ రిసెప్షన్‌లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ అన్నిరెడ్డి



**రాయపర్తి, జూన్ 9, ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లునవత్ పంతులు నాయకు కుమారుడు లక్ష్మణు నాయక్ - వసంత వివాహ రిసెప్షన్ కార్యక్రమం అన్నారం లో జరుగగా ఈ కార్యక్రమం లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన బహుమతులను అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రాజేందర్‌ను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి, జూన్ 9, ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్‌ను సోమవారం వారి కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. రాయపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ రాయపర్తి మండల యూత్ అధ్యక్షుడుఎండీ. మహామూద్ రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్ మరియు వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా ఎస్టీయు 79వ ఆవిర్భావ దినోత్సవం





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్టీయు భవన్‌లో స్టేట్ టీచర్స్ యూనియన్ 79వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్షుడు శిరుప సతీష్ కుమార్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొలం కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శిరుప సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటును ఇటీవల తీసుకొచ్చిన జీఓను నిలుపుదల చేయాలని జూన్ నెలాఖరు తర్వాత విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఏళ్ళ మధుసూదన్,జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మూడ్ కసన్ సింగ్,జిల్లా కార్యదర్శి కిష్టయ్య,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు విష్ణు,దేగల రమేష్,బానోత్ విజయ్,ఆకుల సంతోష్, కందిక రాజు,రసపుత్ రాజు కుమార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయసమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరగని పోరాటాలు

**ఎస్టియూ జిల్లా అధ్యక్షులు కొరవి సుధాకరాచారి**



**తొర్రూరు, జూన్ 9 (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్ టి యూ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి అన్నారు. ఎస్ టి యూ 79వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఎస్టియూ జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్టీయూలోని సీనియర్ కార్యకర్త తాండాల చంద్ర ప్రకాష్‌ను శాలువాల కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ఉద్యోగులకు 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ లో రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు, డిఏలు ప్రభుత్వం నేటికీ విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. ఈ కొత్త అకాడమిక్ ఇయర్ లో టీచర్ల బదిలీలు, ప్రమోషన్లను చేపట్టాలని కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు నియమాలను సడలింపు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్ టి యూ దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, గుంటుక శ్రీనివాస్, గుంటుక యాకయ్య, హరికృష్ణ చారి, కొరవి హైమావతి, చిర్రగోని రమేష్, రాజేశ్వర్, సంపత్ కుమార్, రవి, ఎస్టియూ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నదాతల చెంతకే రెవిన్యూ అధికారులు

### భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి, జూన్ 9,(ప్రజా జ్యోతి): భూభారతి చట్టంతో భూ సమస్యల త్వరగా పరిష్కారం అవుతాయని తుంగతుర్తి తహసిల్దార్ పి దయానందం అన్నారు. మండల పరిధిలో వెంపటి గ్రామంతో పాటు





వెంపటి రెవిన్యూ పరిధి తూర్పు గూడెం, దేవుని గుట్ట తండా, రామన్నగూడెం,గొట్టిపర్తి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దయానందం మాట్లాడుతూ.. గ్రామాల్లోని రైతన్నల చెంతకే రెవిన్యూ అధికారులు వచ్చి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఈనెల 10 వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో దరఖాస్తులు చేసుకోలేని వారు ఈనెల 20 వ తారీకు వరకు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి వీరేందర్, జూనియర్ అసిస్టెంట్ జవహర్, రెవిన్యూ సిబ్బంది సంధ్య, శోభన్, అనిత, ప్రశాంత్, అంగన్వాడి సిబ్బంది ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హద్దు దాటి ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

### జన సంచారంలో పుట్టినరోజు వేడుకలు నిషేధం

### అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం

### కోదాడ పట్టణ సీఐ శివశంకర్ హెచ్చరిక

కోదాడ టౌన్, జూన్ 9 ( ప్రజా జ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో వ్యక్తిగత ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ యువకులకు అవగాహన



కల్పించారు. ఆదివారం రాత్రి కోదాడలోని బహిరంగ ప్రదేశంలో మిత్రుని పుట్టిన రోజు సందర్భంగా కొందరు యువకులు వేడుక నిర్వహించారు. విచ్చలవిడిగా చిందులేస్తూ అల్లరి చేస్తున్న కొందరు యువకులకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకను ఇంట్లో అమ్మ,నాన్నలు, తోబుట్టువులతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. కేసుల పాలు అయితే జీవితంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలి అనే కల నెరవేరదు అన్నారు. భవిష్యత్తు అంధకారమవుతుందని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన యువకులను హెచ్చరించారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి: చైర్ పర్సన్

నడిగూడెం ,జూన్ 9, ప్రజాజ్యోతి: ఎన్నో ఏళ్ల తరబడి భూ సమస్యలతో బాధపడుతున్న రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూ భారతి చట్టంను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



రూపొందించిందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రైతుల తమ భూ సమస్యలపై రెవిన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు రెవిన్యూ సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ శాసన సభ్యురాలు నల మాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని, నియోజవర్గంలో సమస్యల పరిష్కారం చేస్తూ నిరంతరం నియోజకవర్గ సంక్షేమం కోసం పనిచేస్తున్నారని తెలిపారు.రెవిన్యూ సదస్సులో ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ సరిత, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి,నడిగూడెం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతి

నాంపల్లి,జూన్,09(ప్రజాజ్యోతి): మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల నాయకులు నాంపల్లి సంజీవ, కర్నే యాదయ్య ,గంజి సంజీవ ,గౌరు కిరణ్ ,కస్తూరి శ్రీ రామ్ ,ఎదుల్ల యాదగిరి మరియు మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలు లైన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలి

### లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

### ఉచిత షుగర్ పరీక్ష పరికరాన్ని అందజేసిన పులుసు వెంకన్న

### కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన



తుంగతుర్తి, జూన్ 9,(ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంత ప్రజలు లైన్స్ క్లబ్ సేవలను




వినియోగించుకోవాలని లైన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ ఓ జిల్లా వైస్ చైర్మన్ గుడి పూడి వెంకటేశ్వరరావు అన్నారు.సూర్యాపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నీ విశ్రాంత ఉద్యోగుల భవనంలో లైన్స్ క్లబ్ కంటి వైద్యశాల సౌజన్యంతో ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుమూల గ్రామాల్లో విస్తరించాలన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు వందలాదిమంది నిరుపేదలకు కంటి ఆపరేషన్ లతో పాటు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త పులుసు వెంకన్న గౌడ్ షుగర్ నిర్ధారణ పరికరాలను ఉచితంగా లైన్స్ క్లబ్ కు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి కావలసిన వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ కొండ సంతోష్, తుంగతుర్తి దేవాలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, ఐ హాస్పిటల్ విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, ఆర్గనైజర్ వీరేంద్ర చారి, ట్రైని భీష్మ ప్రియ, లైన్స్ క్లబ్ సభ్యులు పాలవరపు సంతోష్, ఓరుగంటి శ్రీనివాస్, సుభాష్, వీరబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నాంపల్లి,జూన్,09(ప్రజాజ్యోతి): బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింహా అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పాల్గొని మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సాగుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలన 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుతూ ఆర్థిక సంస్కరణలు,దేశ సర్వతోముఖాభివృద్ధికి పలు నూతన చట్టాలు తెచ్చారన్నారు. ప్రపంచంలో భారత్ నాలుగోవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్నారు. పాక్ ఉగ్రవాద ముకలపై భారత్ సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టడం చారిత్రక విజయమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అమ్మ కోసం ఒక మొక్క పేరిట ప్రతి ఒక్కరు మొక్కలు



నాటాలని పిలుపునిచ్చారు.ఈ నెల 21న ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చల్లమల కాంతరెడ్డి, పాలగోని శ్రీకాంత్,పానగంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్,లక్ష్మయ్య, నరేష్, శంకర్, నారాయణ రెడ్డి,నర్సింహా, ధరమ్ సింగ్, నాంపల్లి శంకర్,తిప్పని శ్రీధర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మట్టి అక్రమ రవాణాను పట్టించుకోని అధికారులు

### నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు

### ఇరిగేషన్ ఏఈ ఫిర్యాదును సైతం లెక్కచేయని పోలీసులు

### చెరువు మట్టి అక్రమ రవాణా చేసి మామిడి తోటలో డంపింగ్ చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

మునగాల, జూన్ 09(ప్రజాజ్యోతి): మునగాల మండలం కలుకోవ గ్రామంలో గత



మూడు రోజుల క్రితం చెరువులో జెసిపి మరియు 10 ట్రాక్టర్లతో సుమారు 400 ట్రిప్పుల చెరువు మట్టిని పక్కనే ఉన్న మామిడి తోటలో డంపింగ్ చేశారని కలుకోవ గ్రామానికి చెందిన కొందరు ఇరిగేషన్ శాఖ ఏఈ కు ఫిర్యాదు చేయగ ఏఈ వెంటనే స్పందించి అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న వారితో మాట్లాడి ఆపించడం జరిగింది. అనుమతి లేకుండా ఇప్పటివరకు తరలించిన చెరువు మట్టి విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ట్రాక్టర్ నెంబర్లతో సహా పోలీసు వారికి ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కలుకోవ గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలకు పట్టుకొమ్మలైన చెరువులను, కుంటలలో మట్టిని తరలిస్తున్న వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని గుసగుసలాడుతున్నారు. వెంటనే విచారణ జరిపి ఈ మట్టి రవాణా వెనుక ఎవరెవరు ఉన్నారో నెగ్గు తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**కలెక్టర్ , ఎస్పీలకు ఫిర్యాదు చేస్తాం:**

కలుకోవా గ్రామంలో చెరువు మట్టిని తరలించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే సూర్యాపేట జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి



పత్రం అందజేస్తామని, అదేవిధంగా గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ప్రతి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసు అధికారులు కొంతమంది వ్యక్తులకు అనుకూలంగా నడుచుకోవడంతో గ్రామంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఈ విషయంపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదల "సొంతింటి కళ సాకారం"

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్

భూదాన్ పోచంపల్లి,జూన్ 09 (ప్రజాజ్యోతి): ఇండ్లు లేని పేదలకు సొంతింటి కళ సాకారంకై ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కుల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పాక మల్లేష్ యాదవ్ శంకుస్థాపనలు చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ 680 ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలోనే ప్రతి పేదవాడికి ఇల్లు వస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి అనిరెడ్డి జగన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న ఇందిరమ్మ ఇల్లు

నడిగూడెం, జూన్ 9, ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమూనాఇందిరమ్మఇంటి నిర్మాణాలకు ప్రతి మండల కేంద్రాలలో నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది.అందులో భాగంగానే నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి ముస్తాబ్ అవుతున్నట్లు హౌసింగ్ ఎఇ జే ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. 400 చదరపు అడుగుల్లో ఒక బెడ్ రూమ్,హాలు,కిచెన్,ఎటాచ్డ్ బాత్రూంతో నిర్మాణాలు జరిగాయని,ఎలక్ట్రికల్ ప్లంబింగ్,శానిటేషన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు.9 పిల్లర్లతో పటిష్టమైన నాణ్యత




ప్రమాణాలతో పూర్తి చేశామని వివరించారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని చూసి అవగాహనతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని కోరారు.ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ తో పాటు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలనకు వచ్చిన సందర్భంగా వారు ఇచ్చిన సూచనల మేరకు పిల్లర్ రూఫింగ్ సిస్టంతో స్లాబ్ పూర్తి చేశామని,వారిచ్చిన సూచనలన్నీటిని పరిగణలోకి తీసుకొని ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నట్లు వారు వివరించారు.

## రైతులు భూభారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

### ఆర్డీవో సూర్యనారాయణ

కోదాడ టౌన్,జూన్ 9 ( ప్రజా జ్యోతి): రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం కోదాడ మండలం ద్వారకుంటలో భూభారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించి





మాట్లాడారు. భూభారతిలో దరఖాస్తు చేసుకున్న రైతులకు అధికారులు రసీదు ఇవ్వాలన్నారు. సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్ అలీ, ఆర్ఐ జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, పాలకి సురేష్ రెవిన్యూ సిబ్బంది రైతులు ఉన్నారు

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఏసీపీ మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్, జూన్ 9 ( ప్రజా జ్యోతి ) : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్, పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక



ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల పంపిణి కార్యక్రమంలో అయన ముఖ్యతిథిగా పాల్గొన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీబీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు వెంకటాచారి పిల్లల తల్లిదండ్రులు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ మహాసభ

### పేద ప్రజలకు ఎల్లవేళలా ఎర్రజెండా అండగా ఉంటుంది : బచ్చన గొని గాలయ్య

### త్రాగునీరు అందించడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం : పల్లె శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, జూన్ 9 (ప్రజాజ్యోతి ): పేద ప్రజలకు ఎర్రజెండా ఎల్లవేళలా అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గొని గాలయ్య అన్నారు సోమవారం సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ మహాసభ ఆయన పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణత్యాగంతో పదివేల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు.
అదే స్ఫూర్తితో సాగు త్రాగునీరుకై ఉద్యమాలు నడుపుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి




భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించడంలో సిపిఐ ముందుంటుందని తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని 10 రోజులకు ఒకసారి రెండు డ్రమ్ముల నీరు అందిస్తే ఎలా వాడుకుంటారని ప్రశ్నించారు. అధికారులకు ఇంటి పన్నులు వసూలు మీద ఉన్న శ్రద్ధ త్రాగునీరు అందించడం లేదని ఆరోపించారు. తాగునీటి సమస్య పరిష్కరించినట్లయితే మున్సిపాలిటీలోని ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం శాఖ మహాసభలో నూతన కార్యదర్శిగా పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఉడత రామలింగం ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ ఏ రెహమాన్, టంగుటూరి రాములు, బత్తుల సుధాకర్, కొండూరు వెంకటేష్, బెదరకోట యాదయ్య, గంగనపల్లి నరసింహా, పటేల్ నర్సిరెడ్డి, శీను, దాసరి మనోహర్, బద్దుల తేజ, మహేశ్వరం యాదయ్య, బోయ మంకులు, రేగొండ బిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఖరీఫ్ పంట విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు

- నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా చర్యలు చేపట్టాలి
- అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి
- యూరియా, డి ఎ పి వంటి ఎరువుల కొరత రాకుండా చూడాలి
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 9.** ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభం అయిన సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సమీక్షా సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రైతులకు ఖరీఫ్ పంటకి విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనీ, విత్తనాల కొరత ఏర్పడకూడదు అని నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా చర్యలు చేపట్టాలనీ అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలనీ రైతులకు ఏమైనా అపోహలు ఉంటే తొలగించాలని అన్నారు. యూరియా, డి ఏ పి వంటి ఎరువుల కొరత రాకుండా చూడాలనీ అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువుల కొరత, విత్తనాల కొరత వంటి ఏ సమస్య రావొద్దని అధికారులకు సూచించారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 9.** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పాఠశాలలు జూన్ 12 నుండి ప్రారంభం అవుతున్నందున పాఠశాల యొక్క స్థితిగతులను మండల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవోలు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా పెంచల మంజూరు తదితర అంశాలపై అర్జీలు ఈరోజు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 50 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్ కామారెడ్డి ఆర్ డి ఓ వీణ అలాగే ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని తాత మనవడు దుర్మరణం

- పెద్దయిపల్లి వద్ద విషాదకర రోడ్డు ప్రమాదం




**రాజంపేట జూన్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని పెద్దయిపల్లి ఎక్స్ రోడ్డుపై సోమవారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో తాత, మనవడు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. వేగంగా మరియు నిర్లక్ష్యంగా వచ్చిన ఆర్టీసీ బస్సు, టివిఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఢీకొనడంతో ఈ విషాదం సంభవించింది. బస్వన్నపల్లి గ్రామానికి చెందిన దోమకొండ రాములు (50) తన మనవడు, కొంపల్లి శ్రీహాన్స్ (4) ను చికిత్స నిమిత్తం రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళు_న్నారు. చిన్నారి శ్రీహాన్స్‌ను కుక్క కరవడంతో వైద్యం కోసం రాములు తన టివిఎస్ ఎక్సెల్ వాహనంపై హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స అనంతరం ఇంటికి తిరిగి వస్తుండగా, రాజంపేట వైపు వేగంగా దూసుకొస్తున్న ఆర్టీసీ బస్సు వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘర్షణలో ఎక్సెల్ వాహనం పూర్తిగా బస్సు కింద ఇరుక్కుపోయింది. తాత, మనవడు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో వాహనాన్ని బయటకు తీశారు. ఈ ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే బస్వన్నపల్లి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకొని ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “నిర్లక్ష్యంగా బస్సు నడపడం వల్లే ఇద్దరు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు,” అంటూ ఆవేదన చెందారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్నారి శ్రీహాన్స్ తల్లిదండ్రులు కొంపల్లి రవి, కొంపల్లి సుకన్య తీవ్రంగా శోకసంద్రంలో మునిగిపోయారు. తమ ముద్దుల కొడుకు ప్రాణం కోల్పోయిన దుర్విషాదాన్ని తట్టుకోలేకపోతున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ఆర్టీసీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇదే సమయంలో ప్రజలు రోడ్డు భద్రత చర్యలను కఠినతరం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల కళ్యాణ మహోత్సవం

- జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు
- 700 మందికి అన్న ప్రసాద వితరణ




**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 9.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల కళ్యాణ మహోత్సవాన్ని ప్రణయ దాసాజీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గణపతి పూజ,గౌరీ పూజ,పాదుక పూజా కార్యక్రమం,అమ్మ భగవాన్ కల్యాణ మహోత్సవాన్ని భక్తుల కోలాహలం మధ్య నిర్వహించడం జరిగింది. ఈ రోజును బాంధవ్యాల దినోత్సవం గా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమానికి దాతలుగా డాక్టర్ నాగేశ్వరరావు సులోచన ఎల్లారెడ్డి,లైఫ్ హాస్పిటల్ ఎండి ముజీబుద్దిన్,శ్రీ ఆర్యభట్ట విద్యాసంస్థల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి,చీకోటి వెంకటేష్ విజయ నిజామాబాద్,మ్యాడం వెంకటేష్ హేమలత,వసుధ హోటల్ వేణువాణి,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్,పబ్బ స్వప్న వేణు,కామారెడ్డి న్యూరో హాస్పిటల్ నిర్వాహకులు చీకోటి అశోక్,పులగం రాఘవరెడ్డి లు సహకరించడం జరిగింది. దాతలకు ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్,డాక్టర్ బాలు,ఎర్రం సూర్యకాంతం, దిగంబర్,పప్పుల శ్రావణి,పబ్బ జ్యోతి,పాత స్వరూప లు పాల్గొనడం జరిగింది.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్



**ఏర్గట్ల : జూన్ 09 : (ప్రజాజ్యోతి)** మండల కేంద్రనికి చెందిన మాజీ సర్పంచ్ పిట్ల మీనా రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించిన విషయాన్ని తెలుసుకొని మాజీ సర్పంచ్ పిట్ల మీన కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ మనో ధైర్యాన్ని కల్పించిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న హోంగార్డులకు సన్మానం




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 9.** కామారెడ్డి జిల్లా ఎస్పీ ఉత్తర్వులపై, గత కొన్ని సంవత్సరాల నుండి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో సమర్ధవంతముగా విధులు నిర్వర్తించిన ఏడుగురు హోమ్ గార్డ్ లకు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానించి, వారికి కొత్త పోస్టింగ్ లలో రిపోర్ట్ చేయాల్సిందిగా వీడ్కోలు పలకడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ఫర్ అయిన హెచ్ జి ఓ ఎస్ మురళి, బాలరాజు, రాజిరెడ్డి, బషీర్, ప్రభాకర్, అక్తర్, మైసయ్య లు మరియు పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు. వారు పోలీస్ స్టేషన్ కి అందించిన సేవలను, ప్రజలకు దగ్గరైన విధానాన్ని, వృత్తి పట్ల అంకితభావంతో చేసిన పనులను కొనియాడడం జరిగింది.

## వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే ప్రభుత్వంకు బుద్ధిచెప్తం

12వేల జీవనభృతి సాధనకోసం పోరాడుదాం

వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలపుకోవాలి

అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు జి కిషన్




**ఏర్గట్ల : జూన్ 09: (ప్రజాజ్యోతి)** వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వంకు బుద్ధిచెప్తం అని, వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలపుకొని 12వేల జీవనభృతి అమలు చేయాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలకు పూనుకుంటాం అని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు హెచ్చరించారు. సోమవారం నాడు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలకు 12వేల జీవనభృతి అమలు కోసం ఏర్గట్ల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు.... దేశంలో 50% పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో 55% పైగా వ్యవసాయ కార్మికులు ఉన్నారని వీరికి ఏడాది పొడవున వ్యవసాయంలో పని దొరకటం లేదని, పని దొరికిన దినాలలో తక్కువ ఆదాయం వస్తుందని దీనివలన విద్య, వైద్యం, తలదాచుకోవడానికి గూడు లేక జంతువుల మాదిరిగా బతుకుతున్నారని అన్నారు. పుట్టిన పిల్లలకు పౌష్టిక ఆహారం లేక తగినంత బరువు లేక శరీరంలో కావాల్సిన రక్తం లేక వారి పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు లంకె బిందెలు ఉంచాడేమోనని అనుకున్న కానీ ఖజానంత ఖాళీ చేసి పోయాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సరైనది కాదని. ధనిక రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రం అన్న కేసీఆర్ తన పాలనలో వ్యవసాయ కూలీలకు చేసింది. శూన్యమేనని దేశవ్యాప్తంగా 14 కోట్ల వ్యవసాయ కూలీలకు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ పాలనలో వ్యవసాయ కూలీలకు చేసింది ఏమీ లేదని. ఒకరిపై ఒకరు చమత్కారాలు సెల్ ఒక్కులతో కూలీలను మోసం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలకి 4000 రూపాయలు ఇస్తానని హామీ ప్రకారం అంటే సంవత్సరానికి 45 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. తక్షణమే వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా కు ముందు ఏర్గట్ల మండల కేంద్రంలో భారీ ప్రదర్శనగా తాసిల్దార్ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించి తహసిల్దారు కు డిమాండ్స్ తో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి. సత్తెమ్మలు ప్రసంగించగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కోశాధికారి బి. అశోక్,, డివిజన్, మండల నాయకులు , దయల్ సింగ్, రాజమణి,గంగారం, రాములు, నాని, అంజలి, శ్రీనివాస్, పద్మ తదితరులు పాల్గొన్నారు,

## గొట్టిముక్కులలో నాలుగవ రోజు బడిబాట కార్యక్రమం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 9.** దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామంలో బడిబాట కార్యక్రమం సోమవారంతో నాలుగవ రోజుకు చేరుతుంది. గ్రామంలో విద్యార్థుల వివరాలు తెలుసుకొని యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల వివరాలు నమోదు చేసుకొని విద్యార్థుల సంఖ్య ను పెంచుతున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల పిల్లలను బడిలో చేర్పించి, పడి బయట పిల్లల సైతం బడిలో చేర్పించుకొని ఉత్తమ విద్యను అందించి ప్రయోజకులను చేయాలనే నిబంధనల మేరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, శ్రీనివాసుల శర్మ లు పాల్గొన్నారు.

## పాస్పోర్ట్ మిస్సింగ్

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 09.** సోమవారం మొహమ్మద్




మోసిన్ తండ్రి పేరు మొహమ్మద్ హుస్సేన్ మోటార్ సైకిల్ పైన వెళ్తుండగా తన పాస్పోర్ట్ ఎక్కడో మిస్సైంది జిరాక్స్ సెంటర్ కు వెళ్లి చూసేసరికి లేదు పాస్పోర్ట్ కనిపించడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లీట్ చేశారు పాస్పోర్ట్ మొహమ్మద్ మోసిన్ తండ్రి పేరు మొహమ్మద్ హుస్సేన్ నివాసము తాడ్కోల్. గ్రామానికి చెందిన ఎవరికైనా దొరికితే ఈ నెంబర్కు కాల్ చేయగలరు 9133377702.

## జర్నలిస్టుల నిరసన



**బాన్సువాడ ప్రజా జ్యోతి ఆర్ సి 09** ఆంధ్రప్రదేశ్ లో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్ట్ హేయనియమని, అతన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో సోమవారం జర్నలిస్టులు, ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నాయకులు లతీఫ్, ప్రజా సంఘాల నాయకులు ఖలీల్, దుబాస్ రాములు, రవీందర్లు మాట్లాడుతూ,ఏపీలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాస్ రావును అరెస్ట్ చేయడం అన్యాయమని, వెంటనే అతన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ప్రభుత్వాలకు మనుగడ ఉండదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు అంబల్ప్వార్ రాజు, గంట చంద్రశేఖర్, బర్ల సుధాకర్, హైమద్,ప్రచేతన్ కుమార్, యండమూరి వరప్రసాదరావు, మారిశెట్టి హనుమాన్లు, సతీష్, యూనుస్, ప్రమోద్ రెడ్డి, సలీం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల దరఖాస్తులు స్వీకరణ



**రామారెడ్డి జూన్ 09 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం ఘన్పూర్ గ్రామానికి చెందిన రైతుల భూముల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల ద్వారా 75 దరఖాస్తు స్వీకరించినట్లు తాసిల్దార్ ఉమలత, ఆర్ ఐ రవికాంత్, ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం

### – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 09 :** నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవు తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామం భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. ఈ రెండో విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించండి

### – ప్రజావాణిలో 50 దరఖాస్తులు స్వీకరణ – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి), 09 జూన్** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన 50 ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ధరణి 23, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు -02, రుణమాఫీ -02, ఇతర సమస్యల- 23 మొత్తం- 50 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు. కార్యక్రమంలో , అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**ప్రజా జ్యోతి రేగోడు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా




లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దావోదర్ రాజ నర్సింహ ఆదేశాలు మేరకు సోమవారం రేగోడ్ మండల కేంద్రంలో 40 మంది లబ్ధిదారులకు గ్రామ సెక్రెటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ %ూాజూ% చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, %ూాజూ% వైస్ చైనీ చైర్మన్ నాల్చేరువు రాధా కిషన్, మండల కో ఆప్షన్ సభ్యులు చోటు మియా ఆధ్వర్యంలో ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఫాజిల్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, నాయకులు నారాయణ, హరీష్ కుమార్, చిదిరే కృష్ణ, దశరథ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవతలకు బోనాలు





**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 7** రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవం సందర్భంగా రెండు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో వెల్దుర్తిలో గ్రామదేవతలు పోచమ్మ మరియు ముత్యాలమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ఇంటి నుంచి బోనాలు తీసుకువచ్చి గ్రామదేవతలకు సమర్పించారు. అనంతరం మహిళలు గ్రామ దేవతలకు ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. డబ్బు చప్పులతో గౌడ కులస్తులు నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగింపు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గౌడ కులస్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

### – టియు డబ్ల్యూ జే (ఐ జే యు) డిమాండ్



**సంగారెడ్డి, జూన్ 09( ప్రజా జ్యోతి న్యూస్ )** నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని ( టియు డబ్ల్యూ జేఐ జేయు) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కోరారు. ఈ మేరకు సోమవారం నాడు సంగారెడ్డిలో డిఈఓ వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ,ఉపాధ్యక్షుడు ఎం ఏకే ఫైజల్, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి తమ సంఘం పాటుపడుతుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో చాలా మంది జర్నలిస్టులు తమ కుటుంబాన్ని కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. పేద మధ్య తరగతి వర్గాల వారే ఎక్కువ మంది జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు ఫీజు రాయితీ కల్పించడం ద్వారా ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారికి అందించాలని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని జర్నలిస్టుల పిల్లలకు కల్పించాలని డీఈఓ ను కోరారు. గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థలవారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారి ఆ విధంగా కాకుండా కచ్చితంగా ప్రతి విద్యా సంస్థ వారు అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి డీఈఓ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిద్ధిక్, ఫోటో జర్నలిస్టుల సంఘ నాయకుడు ఆరిఫ్, సీనియర్ జర్నలిస్టులు రవి, పరంజ్యోతి నాగరాజుగౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో 18 మండలాలు

### – ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకం

### – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**మెదక్ (ప్రజాజ్యోతి), 09 జూన్ :** గిరిజన ప్రజల వ్యవసాయ భూములకు నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి వారి భూములలో ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలు చేయనున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి సమావేశ హాలులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ, భూగర్భ జల శాఖ జిల్లా అటవీ శాఖ వివిధ శాఖల అధికారులతో సౌరగిరి జల వికాసం పథకంపై కలెక్టర్ సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా పైలెట్ ప్రాజెక్టుగా మెదక్ జిల్లాలో 18 మండలాల్లో ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలుకు ఎంపిక చేసిందని అన్నారు. 2025-26 సంవత్సరము నకు గాను 85 లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. , సంగారెడ్డి, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాలకు నోడల్ జిల్లాగా మెదక్ జిల్లాగా మెదక్ ఎంపిక అయిందన్నారు. (ఆర్వోఎఫ్ఆర్ ) పట్టా ఉన్నపోడు భూములు వర్షాధారం ద్వారానే సాగు చేస్తుండడం వల్ల గిరిజనులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటూ . ఈ భూములకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో బోరు బావులను త్రవ్వించి, సౌర విద్యుత్ సౌకర్యం కల్పించి, ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు ,వంటి పనులను ఈ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి మేలు చేస్తాయని వివరించారు. తక్షణమే భూగర్భ జల అధికారులు తమ బృందాలతో గ్రౌండ్ వాటర్ సర్వే జరిపి బోర్ బావులను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు కావలసిన పండ్ల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్ , నిమ్మ, మామిడి వెదురు మొక్కలను సిద్ధం చేసుకోవాలని, డ్రిప్ పైపులను, స్పింకర్లను సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింట బడి బాట కరపత్రం పంపిణీ కార్యక్రమం

**సిర్గాపూర్ జూన్ 09(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని పిఎస్, యుపిఎస్, ఉన్నత పాఠశాలలో భాగంగా బడి-బాటలో విద్యా శాఖ ఇచ్చిన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం బడి ఈడు ఉన్న పిల్లల ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో నమోదు చేయ్యాలని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. జడ్పి. హెచ్.ఎస్ సిర్గాపూర్ పాఠశాల ఇంచార్జి హెచ్ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం గురునాథ్, మహేందర్, కొండాపురం వెంకట్ రావ్, సిఆర్పి శివ కుమార్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అలాగే ఎంపీపీస్ సిర్గాపూర్, ఎంపీ,




యుపిఎస్ బొక్కస్ గామ, సుల్తానాబాద్, అంతర్గావ్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సోమవారం రోజు బడి-బాట కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల నమోదు పెంచుటకు అందరూ కలిసి కట్టుగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కలిసి సమిష్టిగా కృషి చేస్తున్న వారికి ఎంఈవో నాగారం శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

### – రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) – పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి

### – సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి – జూన్ 12 న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి

### – బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క






**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 09 :** తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి డిపిఓ యాదయ్య,సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించా లని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకో వాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. వంద శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయు లకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నా రని, పిల్లలు ఏం నేర్చుకుంటు న్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించా లని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కోన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి..

**- ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ, డి.చంద్రశేఖర్**





**పరిగి, జూన్ 09 (ప్రజాజ్యోతి) :** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరు పుతూ మానవతా విలువలు, ఉన్నతమైన విద్యా ప్రమాణా లతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న మన గ్రామంలోని ప్రాథమిక అలాగే ఉన్నత పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పరిగి మండలంలోని మిట్ట కోడూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి చంద్రశేఖర్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల యొక్క ప్రత్యేకతలతో ముద్రించిన కరపత్రములను గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రములను పంచుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుపుతూ - రెండు జతల యూనిఫార్మ్స్, ఉచిత పాఠ్యపుస్తకములు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ తో పాటు ప్రతిరోజు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలియజేశారు. ఇట్టి బడిబాట కార్యక్రమంలో ఉన్నత పాఠశాల తోపాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లక్నాపురం శ్రీనివాస్, మధుసూదన్ రావు, ఏ కృష్ణయ్య, ఎం నర్సింలు, సాదిక్, కవిత మేడం, అంగన్వాడీ టీచర్స్ పద్మమ్మ, చంద్రకళ విద్యార్థుల తల్లిదండ్రులు బడి ఈడు ఉన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ .9.(ప్రజాజ్యోతి) :** బోయిన్ పల్లి బాపూజీ నగర్ శ్రీ పోచమ్మ దేవాలయం 15 వ వార్షికోత్సవము సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిధిగా ఫల్గుణి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ..అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని శ్రీగణేష్ హామి ఇచ్చారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు శంకర్ , బాలకృష్ణ. నాగరాజు. మురళి, తదితరులు పాల్గున్నారు

## పదవులు లేకున్నా ప్రజా సమస్యలపైనే ధృష్టి ..



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ /జూన్.9 (ప్రజాజ్యోతి) :** పదవులు లేకున్నా ప్రజా సమస్యలపైనే ధృష్టి సారిస్తూ స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ చొరవతో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కించేం దుకు కృషి చేస్తున్నట్లు బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి అన్నారు. ఓల్డ్ బోయినపల్లి 119డివిజన్ జయశంకర్ నగర్, హరిజన బస్తీ లలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చొరవతో భారతీయ జనతా పార్టీ నాయకులు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో 18 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధిదీపాలు వేయడం జరిగింది, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నట్లు తెలిపారు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ రావు అశోక్ యాదవ్ రమేష్ దేవయ్య మని రవి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి పట్టుకొమ్మలు

**- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** కాలనీలో అభివృద్ధి చెందాలంటే సంక్షేమ సంఘాలు ఎంతో దోహదపడతాయని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయశం కర్ కాలనీలో జరిగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మహేష్ కాలనీ వాసులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేష్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జయ శంకర్ కాలనీలో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు కాలనీ ప్రజలందరికీ అన్నివిధాల సహకారాన్ని అందిస్తూ, కాలనీ అభివృద్ధికి తొర్పడాలని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టాన్ని తూట్లు పొడుస్తున్న ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు

**- ప్రభుత్వం వెంటనే విద్య హక్కు చట్టాన్ని అమలుపరచాలి**
**- ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఫీజులు నియంత్రించాలి**
**- బిఆర్ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్**



**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి) :** ప్రైవేటు కళాశాలు, పాఠశాలలలో అధిక ఫీజులను కట్టడి చేయాలనీ బిఆర్ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ డిమాండ్ చేశారు. డొనేషన్ అడ్మిషన్ పేరుతో ప్రవేటు పాఠశాలలు, కళాశాలలు విద్యార్థుల తల్లితండ్రులనుండి విపరీతమైన డబ్బులు వసూలు చేసి చదువును వ్యాపారంగా మర్చుతున్నారని, ఫీజులు, యూనిఫాం, పుస్తకాల పేరొతో మోయలేని ఆర్థికభారాన్ని మోపుతున్నారని అశ్వంత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తు ఎవరికి వారు రాసుకున్న చట్టాన్ని అమలు చేస్తున్నారని విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్న ఫీజుల నియంత్రణ పై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రవేటు పాఠశాలలు ఇష్టారీతిన ఫీజులు పెంచుతూ లాభార్జన చేస్తున్నాయని, విద్యను వ్యాపారంగా మారిస్తే దేశభవిష్యత్ ప్రమాదంలో పడుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిచి విద్యాహక్కు చట్టాన్ని అమలుపరిచి ప్రవేటు కళాశాలలను, పాఠశాలలను కట్టడి చేయాలని అశ్వంత్ కుమార్ కోరారు.

# విద్యార్థులను చేర్పించాలంటూ ఇంటింటి ప్రచారం



**- మల్కాపూర్‌లో బడిబాటకు విశేష స్పందన**
**- సకల సౌకర్యాలు మంచి విద్య బోధన - తల్లిదండ్రులకు భరోసా కల్పించిన - పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్యా నాయక్**



**తాండూరు జూన్ 09 ప్రజాజ్యోతి :** ఈనెల 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్యా నాయక్ చెప్పారు. ఇందులో భాగంగా సోమవారం రోజు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను చేర్పించడం కోసం తల్లిదండ్రులతో సంప్రదించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా అనేక సౌకర్యాలు కల్పించడమే కాకుండా అనుభవ ఆజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన విధానం, ఉచిత పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులు, అందించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు మధ్యాహ్నం సమయంలో పౌష్టిక ఆహారం అందించడం కోసం మంచి భోజన సదుపాయం ఉందన్నారు. విద్యార్థులకు భద్రతతో పాటు ఆత్మరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. మన ఊరు మన పాఠశాల అనే ఆలోచన విధానంతో పాఠశాల అభివృద్ధి కోసం మీ అందరూ సహకరించాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు యూసుఫ్, రవికుమార్, చంద్రకాంత్, భరత్, అంజమ్మ, పరమేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 9(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డు లు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయి

**- చెరువు సుందరీకరణను వెంటనే పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు**
**- బోయిన్పల్లి లోని రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి**
**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** బోయిన్పల్లిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్పల్లి లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద అసంతృప్తిగా జరుగుతున్న పనులుపై అసహనం వ్యక్తం చేశారు. చెరువును రెండు సంవత్సరాల క్రితమే ఎంతో సుందరీకరణగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 17 కోట్లు నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టామని, ఇక్కడ కాలనీవాసులు దోమలతో ఇబ్బంది పడుతున్న నేపద్యంలో గుర్రపు డెక్క నిర్మూలన, చెరువు శుద్ధి, బతుకమ్మ కుంట ఎంతో అందంగా తీర్చిదిద్దామని, ఇంకా చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు. అలాగే చెరువు వద్ద మట్టి తెచ్చి వేయడం పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాహనాలు పార్కింగ్ సంబంధించి నిర్మూలన చర్యలు తీసుకోవాలని, చెరువుని ఎంతో అభివృద్ధి చేద్దామన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులతో సమస్యలపై చర్చించారు. ఇందులో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి వారి కాలనీలో ఉన్న డ్రైనేజ్, విద్యుత్, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు సమస్యలపై వినతి పత్రాలు అందించి వారి సమస్యలను వివరించారు. వర్షాకాలం దృష్ట్యా కొన్ని కొన్ని కాలనీలో నీరు నిలవ ఉండడం వల్ల ఎన్నో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అలాగే డ్రైనేజీ సమస్యలు అక్కడక్కడ ఉన్నాయని ఆర్ఆర్ నగర్, హెచ్ సి ఎల్ కాలనీ మొదలగు కాలనీ వాసులు వివరించడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వారి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ పత్రాలు అందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్లో ఉండిపోయాయని కొన్ని పనులు నిధులు కేటాయించినా కూడా ముందుకు సాగనివ్వడం లేదని, అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. బోయిన్పల్లి లోని ప్రధానంగా రోడ్డు విస్తరణ పనులు కూడా ఆగిపోవడాన్ని ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళతామని అన్ని సమస్యలు సత్వరమే పూర్తి చేస్తామని ప్రజలకు ఎప్పుడూ నేను అండగా ఉంటానని అభివృద్ధికి ఎక్కడైనా అధికారులు కానీ, ప్రభుత్వం కానీ నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన పోరాడడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు కూడా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగా ల అధికారులు, కాలనీ అసోసి యేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా పెట్రోల్ బంక్ ట్రయల్ సేల్ నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





**సంగారెడ్డి, జూన్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో తొలిసారిగా సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోలు బంక్ ను నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పెట్రోల్ బంక్ మొట్ట మొదటిసారిగా మహిళల చేత నడిపించబడుతుందన్నారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ లో పెట్రోలు బంకు నిర్మాణం ఇప్పటికే పూర్తయిందిదని, మొత్తం 14 మంది మహిళల సిబ్బంది పనిచేస్తున్నారని, అందులో ఇద్దరు మహిళలు మేనేజర్లుగా, పన్నెండు మంది మహిళలు ఆపరేటర్లుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పెట్రోల్ బంకు నిర్వహణ ద్వారా మహిళల కుటుంబాలు ఆర్థికంగా బలపడే అవకాశాలు ఉన్నాయన్నారు. త్వరలోనే పెట్రోల్ బంకుకు సెక్యూరిటీ నియమిస్తామన్నారు. ట్రయల్ సేల్ అనంతరం వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో డీజిల్ పోయించుకొని తన సొంత డబ్బులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిడిఆర్డి ఒ జ్యోతి, అదనపు డిఆర్డిఒ జంగారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి..



**బాలానగర్, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో శనివారం చోటు చేసుకుంది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని పాపయ్య యాదవ్ నగర్ కు చెందిన గడ్డం ప్రకాష్ రావు(45), వృత్తిరీత్యా ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి తీవ్ర వంతులో కావటంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకెళ్లగా, అక్కడి డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. అట్టి విషయమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ మేరకు బాలానగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతుడి బాడీని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు. అనుమానాస్పద మృతిగా బాలనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఓల్డ్ బోయినపల్లిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ జూన్.9 (ప్రజాజ్యోతి) :** మరమ్మతుల కారణంగా బోయినపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 .30 గంటల వరకు భూదేవినగర్, రామరాజు నగర్, శంకర్ ఎనక్లేవ్, సమతా నగర్ ప్రాంతాలలో అదేవిధంగా మధ్యాహ్నం 2:30 నిమిషాల నుండి సాయంత్రం 6 .30 వరకు హర్షవర్ధన్ కాలనీ, ప్రియదర్శిని సెంటర్, ఓల్డ్ బోయినపల్లి లాస్ట్ బస్సు స్టాప్, అలీ కాంప్లెక్, బడగూడ ప్రాంతాలలో చెట్ల తొలగింపు, విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా బోయినపల్లి విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో కాల్ చేయవల్సిన ఫోన్ నంబర్‌లు 8712470559 లేదా ఏడీఈ, 8712470348, 8712470346 .

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ప్రతి సమస్య

**పరిష్కారానికి కృషి వి.జగదీశ్వర్ గౌడ్**




**శేరిలింగంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు తమ వద్దకు తీసుకువచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం,ప్రజల కోసం పనిచేస్తాం,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల వెంటే ఉంటాం అని జగదీశ్వర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.సోమవారం నగర మేయర్ గద్వాల్ వినాయలక్ష్మి ని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,మాదాపూర్/హాఫీజ్ పేట్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని స్మశానవాటికల అభివృద్ధి పనులు,మంజీర పైప్ లైన్ రోడ్డు,నల్లగండ్ల చెరువు అభివృద్ధి,నాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,మంత్రి .దుద్దిల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ,హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని,ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 9, ప్రజా జ్యోతి:

పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ 19వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, గురించి ప్రజల అవగాహన చేయడమైనది కమిషనర్ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు చేసి, మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని



తెలిపినారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందని. పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని తెలపడం జరిగింది. హానికరమైన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని తెలిపినారు. పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి ఇచ్చుటకు ప్రజలందరూ సహకరించాలని కోరడం జరిగింది. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం దృశ్య ముందస్తుగా సీజనల్ వ్యాధుల గురించి అవగాహన చేయడం, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందంగాల ప్లాస్టిక్ వాడరాదని ప్రజలకు తెలిపారు, ప్రజలందరూ ఇంటి నుంచి వెలువడే తడి చెత్త ద్వారా హోమ్ కంపోస్టింగ్ తయారు చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,ఎండి నిజాం,అశోక్ , నరేష్, నరసయ్య పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకులు

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 9, ప్రజా జ్యోతి:

కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుల్తాన అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం 2 యూనిట్లు ఒ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ




రక్తదాతల అనుసంధాన కర్త మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు - మహమ్మద్ ఖుతుబద్దీన్ పాషా, ఎనుగందుల ఉదయ్ కుమార్ సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని ఎం.ఎం.ఎం సెల్ పాయింట్ యజమాని, సామాజిక సేవకుడు చిట్యాల మహేష్ కి సమాచారం తెలుపగ మహేష్ గారు తనతో పాటు కోరుట్ల పట్టణానికి చెందిన మహేష్ బావ రాచకొండ రాజవేణు రక్తదానం చేస్తాడని ఇద్దరు కలిసి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చెయ్యడం జరిగింది. మహేష్ , రాజవేణు అత్యవసర సమయంలో ఒ పాజిటివ్ రక్తం అవసరం అని సోషల్ మీడియాలో సమాచారం వస్తే ఎక్కడికైనా వెళ్లి రక్తం, ప్లేటెల్ దానం చేసి వస్తారు. అత్యవసర సమయంలో రక్తదానాం చేసి ప్రాణధాతగా నిలిచిన చిట్యాల మహేష్ ని రాచకొండ రాజవేణు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఖుతుబద్దీన్ పాషా ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# జగిత్యాల లో మొట్ట మొదటి గ్యాస్ట్రో ఆసుపత్రి ప్రారంభం

జగిత్యాల టౌన్,జూన్ 09,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో వీనస్ గ్యాస్ట్రో, లివర్,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సోమవారం ఉదయం ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో



ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక హాజరై పూజలు చేసి వినస్ గ్యాస్ట్రో హాస్పిటల్ అధినేత డాక్టర్ సాయికుమార్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలంగాణ స్టేట్ ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గురువారెడ్డి రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ప్రారంభించారు. జగిత్యాల పట్టణంలో మొట్టమొదటి గ్యాస్ట్రో హాస్పిటల్ ఇదే కావడం గమనార్హం ఏ ఐ జీ హాస్పిటల్స్ అధినేత, పద్మ విభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి, జూమ్ లో మాట్లాడుతూ ఈ గ్యాస్ ట్రో హాస్పిటల్ జగిత్యాలకి తలమానికంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని డాక్టర్లు డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ పద్మిని,డాక్టర్ మొర సుమన్,డాక్టర్ అయిల్ నేని సుమన్ రావు,చిట్కేశ్వరి గంగాధర్, శ్రీదేవి, డాక్టర్ సాయికుమార్, శ్రేయ, పట్టణ ప్రముఖులు, డాక్టర్లు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువ రైతు మృతి

కోనరావుపేట:జూన్. 9(ప్రజా జ్యోతి)

మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన అన్నవేనీ తిరుపతి(36) స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులు,అప్పుల బాధతో తీవ్ర మనస్తాపం గురై ఈ నెల 5 న ఇంట్లో గడ్డి మందు తాగాడు.గమనించిన భార్య స్థానికుల సహాయం తో ఎల్లారెడ్డి పేట లోని ప్రైవేట్ దవాఖాన కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుని తల్లి లక్ష్మీ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.మృతునికి భార్య లతిక,కూతురు హన్సిని, కుమారుడు ఉన్నారు.



# హత్యకు దారితీసిన గొడవ

## ఎనిమిది మంది నిందితులు అదుపులోకి

## హత్య వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రఘు చందర్

మల్యాల ,మే 9 ,ప్రజాజ్యోతి:

కొండగట్టు లో జరిగిన యువకుడి హత్యకు సంబంధించిన వివరాలను జగిత్యాల జిల్లా డి.ఎస్.పి రఘుచందర్ సోమవారం మల్యాల మీడియా సమావేశంలో వెల్లడించారు. డి.ఎస్.పి రఘు చందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కొండగట్టులో హత్యకు గురైన మృతుడు ఉప్పు రమణారెడ్డి అన్న ఉప్పు నిరంజన్ రెడ్డి తన తమ్ముని చంపి కొండగట్టు మెట్ల దారిలో పూడ్చిపెట్టినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరిగింది అన్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా ఏ 1 బండి సిద్ధార్థ, ఏ 2 చింతలకోటీ వినయ్, ఏ 3 పస్తం ఈశ్వర్ లు జరిగిన సంఘటన వివరించినట్లు తెలిపారు. ఈనెల రెండో తారీకు సోమవారం ఏ1 బండి సిద్ధార్థ హల్దీ ఫంక్షన్ జరుగుతున్న సమయంలో మృతుడు బైక్ పై అటు ఇటు వెళుతూ అల్లరి చేశాడు. సాయంత్రం సమయంలో ఒక హెూటల్ దగ్గరికి వెళ్లిన యువకులతో అక్కడే ఉన్న రమణారెడ్డి గొడవ పెట్టుకుని చంపేస్తానని బెదిరించాడు. మృతుడు రమణారెడ్డికి కొంతమంది యువకులకు గతంలోనే గొడవలు ఉండడంతో తనను చంపేయాలని నిర్ణయించుకున్న బండి సిద్ధార్థ చింతల కోటి వినయ్ పస్తం ఈశ్వర్ మాట్లాడుకుందామని మృతుడిని పల్సర్ బైక్ పై కొండగట్టు మెట్ల దారి పైపు తీసుకువెళ్లారు. అక్కడికి వెళ్లిన




తర్వాత వీరందరూ కలిసి చేతులతో కొట్టి మృతుడు కింద పడడంతో బండరాయితో తలపై మోది చంపారు. ఆ మృతదేహం అక్కడే ఉంటే తమపై అనుమానం వస్తుందన్న ఉద్దేశంతో పస్తం ఈశ్వర్ ఫోన్ చేయగా ఏ 4 దాసరి ఆకాష్, ఏ 5 మంచినీళ్ల అజయ్, ఇద్దరు మైనర్ బాలురు, ఏ 6 పంజాల మధు మట్టిని తీసే పారం తీసుకొని వచ్చాడు. వెంటనే వారందరూ కలిసి కొండగట్టు మెట్ల దారి పక్కన ఉన్న ఉపాధి హామీ 100 రోజుల పని గుంతలో మృదేహాన్ని వేసి మట్టి కూడిపినారని తెలిపినట్లు జగిత్యాల జిల్లా డిఎస్పి రఘు చందర్ తెలిపారు. నేరస్తుల వద్ద నుండి 9 మొబైల్ ఫోన్లు ఒక పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఉప్పు రమణ రెడ్డి పై 27 కేసులు నమోదయి ఉన్నట్లు కరీంనగర్లో ఒక పిడి యాక్ట్ కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించి వచ్చినట్లు మల్యాల సిఐ నీలం రవి తెలిపారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్ 09:

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు



సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రామగిరి మండలం రాజపూర్ గ్రామానికి చెందిన ఖతీజా బేగం సింగరేణి భూసేకరణ కింద సర్వే నెంబర్ 207 లో ఉన్న తన కోల్పోయిన భూమికి అవార్డు రాలేదని, జాయింట్ సర్వే చేయించి అవార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్ జి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం భోజం పేట గ్రామానికి చెందిన కే.సాయి కృష్ణ తన తండ్రి కే.రమేష్ 2019 సంవత్సరంలో మరణించాడని తన తండ్రి పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమి ఏళ్లు తనకు బదలాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన టి.ఎం.మల్లయ్య కుమారులు స్వామి, మల్లేష్ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే దారిని కబ్జా చేస్తే తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకో తహసిల్దార్ కు రాస్తూ వెంటనే విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో డివిజన్ల విభజన గందరగోళం

## హద్దులు నిర్ణయించడంలో అయోమయం

## డివిజన్ల పునర్విభజన పై ఫిర్యాదుల వెల్లువ

కరీంనగర్ రూరల్,జూన్ 09 ,ప్రజాజ్యోతి:

కరీంనగర్ నగరపాలక సంస్థలో డివిజన్ల విభజన గందరగోళంగా మారింది.ఫలితంగా ఒక డివిజన్ ఓటర్లు



ఇంకో డివిజన్ పరిధిలోకి వెళుతున్నారు.పోలింగ్ కేంద్రాలు మారిపోతున్నాయి. కరీంనగర్ తో పాటు విలీన గ్రామాల డివిజన్లలో ఈ సమస్య ఉత్పన్నమవుతోంది.కరీంనగర్ నగరపాలక సంస్థలో అధికారులు చేపట్టిన డివిజన్ల పునర్ విభజన తీరుపై అన్ని వైపుల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. నగరంలో అన్ని పార్టీల నేతల నుంచి డివిజన్ల స్వరూపాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ముఖ్యంగా డివిజన్ల భౌగోళిక స్వరూపాల తీరుపై కూడ తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వస్తున్నాయి.అధికారులు కేవలం ఇంటి నంబర్లను పరిగణనలోకి తీసుకొని 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజించటంపై విమర్శలు వస్తున్నాయి.సోమవారం వరకు 30కి పైగానే ఫిర్యాదులు వెల్లువెత్తాయి,కరీంనగర్ మున్సిపల్ అధికారులు చేసిన డివిజన్ల పునర్విభజనలో 3వ డివిజన్ అశాస్త్రీయంగా ఉందని సోమవారం దుర్శేడ్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని కలసి వినతిపత్రం అందజేశారు,
ఇష్టారాజ్యంగా డివిజన్లను విభజించారు మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు కరీంనగర్ నగరపాలక సంస్థలో డివిజన్ల విభజనను అధికారులు ఇష్టారాజ్యంగా విభజించారు,మా దుర్శేడ్ గ్రామానికి చెందిన గృహ నంబర్లలో కేవలం 5-1 నుండి 5-20 వరకు మాత్రమే డివిజన్ 3లో పొందుపరిచారు,కాని రెవెన్యూ రికార్డుల ప్రకారం దుర్శేడ్ గ్రామ పరిధి 5-1 నుండి 5-78/1 వరకు విస్తరించి ఉన్నది,దీనికి నా దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి,ఈ కారణంగా 5-21 నుండి 5-78/1 వరకు గల గృహాలు ఏ డివిజను చేర్చబడ్డాయన్న విషయంపై స్పష్టత లేక ప్రజల్లో అయోమయం ఏర్పడింది.దుర్శేడ్-గోపాల్పూర్ పోలింగ్ స్టేషన్లు 104 నుండి111 వరకు కలిపి చూసినప్పుడు ప్రతిపాదిత డివిజన్-3 లో ఓటర్ల సంఖ్య 5970గా ఉండాలి కాని మున్సిపల్ ముసాయిది నోటిఫికేషన్లో కేవలం 5037 ఓటర్లు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.దీన్ని బట్టి 937 ఓట్ల సమాచారం స్పష్టంగా లేదు,గోపాలపూర్,దుర్శేడ్ మధ్య 100 అడుగుల రాజీవ్ (స్టేట్ హైవే) రహదారి ఉన్న నేపథ్యంలో వీటిని కలిపి ఒకే డివిజన్ గా మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా చేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది,ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డీలిమిటేషన్ ప్రక్రియ శాస్త్రీయంగా చేపట్టాలని గ్రామ ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నా,

# జూన్ 18 లోపు దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలి

## జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 09:

జూన్ 18 లోపు దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయకమైన ఉపకరణాలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అర్హులైన దివ్యాంగులకు 2025-26 సంవత్సరానికి ఉచితంగా పంపిణీ చేయుటకు తెలంగాణా వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాదు వారి ద్వారా అందించుటకు ఆదేశాలు జారీ చేయబడ్డాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. పెద్దపల్లి జిల్లా లోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు %ట్ట్రజూం:ౄ/శీవివిఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% // అనుమ వెబ్ సైట్ నందు జూన్ 18 లోపు అన్ని ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన దివ్యాంగులకు ఉచితముగా ఉపకరణాలు పంపిణి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు
-

# దివ్యాంగులకు అన్నదానం

సుల్తానాబాద్ జూన్ 9 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో సోమవారం కీర్తిశేషులు పల్ల చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి కుమారుడు పల్లా శ్రీనివాస్ (నందిని కన్స్ట్రక్షన్ ), యజమాని ది వ్యాంగులకు అన్నదానం



చేశారు. ఈ సందర్భంగా పల్ల శ్రీనివాస్ మాట్లాడు తూ అన్ని దానాల కన్నా అన్నదాన గొప్పదని... ప్రతి ఒక్కరూ జ్ఞాపకార్థం మానసిక వికలాంగులకు అన్నదానం చేయాలన్నారు, ఈ కార్యక్రమం లో ఏపీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు కొమురవెల్లి భాస్కర్, మంద శ్రీనివాస్ గౌడ్ , సామాజిక సేవకులు ఎలగందుల మల్లేశం , మియాపురం( ఏకశిలా) శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

# జూలై 31 లోపు ఎస్సీ న్యాయవాద పట్ట భద్రులు శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

.... జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 09:

జూలై 31 లోపు ఎస్సీ న్యాయవాద పట్ట భద్రులు ప్రభుత్వ న్యాయవాది వద్ద శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఎస్సీ న్యాయవాద పట్టభద్రులు 2025-26 సంవత్సరానికి గాను జిల్లా ప్రభుత్వ న్యాయవాది వద్ద న్యాయవాద వృత్తిలో శిక్షణ పొందుటకు కొత్తగా న్యాయవాద పట్టా పొందిన ఎస్సీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రెండు లక్షల మించి ఉండకూడదని, ఇట్టి శిక్షణ పొందినందుకు జూన్ 11 నుండి జూలై 31 లోపు %ఒషఒ.వశ్రీఖఅస్త్రుఖువజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ నందు ఎస్సి న్యాయవాద అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# జూన్ 30 వరకు రేషన్ గడువు పొడిగింపు

## అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్ 09:

రేషన్ కార్డుదారులు తమ రేషన్ తీసుకునేందుకు గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని



అదనపు కలెక్టర్ డి.వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ బియ్యం జూన్ మాసంలో మూడు నెలలు ఒకేసారి పంపిణీ చేస్తున్నందున గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందకుండా ఇట్టే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గడ్డి మందు తాగి వివాహిత ఆత్మహత్య

చొప్పదండి ,జూన్ 9 ( ప్రజాజ్యోతి):

చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన ఎడ్ల తేజసాయిశ్రీ (30) అనే వివాహిత గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. ఈనెల 5న రాత్రి భర్త జగన్ ఇంటికి రాలేదని, 6వ తేదిన భర్తతో గొడవ పెట్టుకుంది. మనస్థాపంతో క్షణికావేశంలో అదే రోజు ఉదయం గడ్డి మందు తాగింది. విషయం కరీంనగర్ లో ఉన్న తన చిన్నమ్మకు తనే ఫోన్ చేసి చెప్పగా 108 లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించగా చికిత్స



పొందుతూ మరణించారు. మృతురాలికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చొప్పదండి తాహశీల్దార్ నవీన్ కుమార్, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి మార్చురీకి చేరుకొని పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో 94 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం- సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆటో నగర్- పొన్నేకల్ డొంక వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రెండు పడకల గృహం అప్పగింత ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.పోలేపల్లి గ్రామంలో పోలేపల్లి నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ ఎన్.ఎస్. కెనాల్ లాక్స్ వరకు 2 కోట్ల 86 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఖమ్మం రూరల్ మండలం తెల్లారుపల్లి గ్రామం ఎస్సీ నివాస ప్రాంతంలో 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎల్. బాబు, భారతి దంపతుల ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేసి, త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, వెంట వెంటనే డబ్బులు మంజూరు చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తెల్దారుపల్లిలో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 50 లక్షలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 81 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లను గ్రామంలో నిర్మించామని మంత్రి గుర్తు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి దోబిఘాట్ వరకు, ఖమ్మం నుంచి కోదాడ తెల్దారుపల్లి, తెల్దారుపల్లి నుంచి రాముడి చెరువు, తెల్దారుపల్లి నుంచి తల్లంపాడు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో 4 రోడ్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు.81 లక్షల రూపాయలతో ఖమ్మం నుంచి తెల్దారుపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసామని అన్నారు. 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామని, నీటిపారుదల శాఖ సంబంధిత రెండు పనులు పూర్తి చేశామని త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ నూతనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా 12 వేల రూపాయలకు పెంపు, 21 వేల కోట్ల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.గ్రామంలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గత పాలకులు విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందని,



పేదలకు అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గత ఏడాదిన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్, నీటి పారుదల కాల్వలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వందల కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను 200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరందించండి

- సీతారామ ప్రాజెక్టు రిడిజైన్ చేసి రైతులకు నీళ్లు అందివ్వాలి
- ఎమ్మార్వో ఆఫీస్ ముందు బిఆర్ఎస్ నాయకులు ధర్నా

టేకులపల్లి,జూన్09,ప్రజాజ్యోతి:
సీతారామ ప్రాజెక్టు ను రీ డిజైన్ చేసి తద్వారా పంట భూములకు నీరందించి ప్రభుత్వం ఆదుకోవాలని వరప్రసాద్ అన్నారు. టేకులపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బొమ్మర్ల



వరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ మండల నాయకులతో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వో వీరభద్రంకు వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ బంజర పడ్డ బీడు భూములకు సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ చేసి ప్రతి ఎకరానికి సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని లేనిచో పెద్ద ఎత్తున రాస్తాకో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కినేని సురేందర్ రావు, బానోత్ కిషన్ నాయక్, పులిసింగి నాయక్, భూక్యరాజా నాయక్,చీమల సత్యనారాయణ,ముచ్చ జయరాజు,లక్కపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీపిలో సీటు సాధించిన విద్యార్థినికి చెక్కు అందజేత

భద్రాచలం, జూన్ 9(ప్రజాజ్యోతి ):
అశ్వారావుపేట మండలం బండారుగుంపు గ్రామానికి చెందిన వైశాలిరెడ్డి యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేషన్ సికింద్రాబాద్ ఉ



స్మానియా యూనివర్సిటీ కళాశాలలో బీఏ సీటు సాధించింది. బీఏ కోర్సు చదవడానికి హాస్టల్ ఫీజు మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా విడతల వారీగా చెల్లించడం జరిగిందని, సెకండియర్ కోర్సు పూర్తికావడంతో సోమవారం ఐటీడీఏ పీవో రాహుల్ ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆ విద్యార్థినికి హాస్టల్ ఫీజు రూ.19,280 చెక్కును తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. చదువులో మరింత ప్రతిభ కనబర్చాలని, తల్లిదండ్రులపై భారం పడకుండా చదువును సాగించాలని ఆ విద్యార్థినికి సూచించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో దేవిద్రాజ్, డీడీ మణెమ్మ, ఈఈ హరీష్, బాలిక తల్లి పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిలో జీవనోపాధి పెంపు కోసమే దరఖాస్తులు చేసుకోవాలి

**-గిరిజ దర్బార్ లో ఐటీడీఏ పీవో రాహుల్**

భద్రాచలం, జూన్ 9(ప్రజాజ్యోతి ):

గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడం కోసమే దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తులు స్వీకరించబడవని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో పీవో రాహుల్ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత త్వరగా అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని యూనిట్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు పెట్టుకున్న అర్జీల్లో పోడు భూములు, వ్యక్తిగత, భూ సమస్యలు, గిరిజన గురుకులాల్లో ఇంటర్మీడియట్, ఐదవతరగతిలో సీట్లు ఇప్పించడం, గిరిజన వికాసం ద్వారాబోర్లు వేసుకోవడానికి అనుమతి, ట్రైకార్ ద్వారా బోరు, కరెంటు, మోటారు వేసుకోవడానికి అనుమతులు, వితంతు పెన్షన్లు, పోడు పట్టాల పేర్లు మార్పు, కిరాణాషాపులు, ఫ్యాన్సీ స్టోర్లు పెట్టుకునేందుకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులు, ఉన్నత చదువుకు ఆర్థికసాయం తదితర వాటికి సంబంధించి అర్జీలు గిరిజనులు సమర్పించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో దేవిద్రాజ్, డీడీ మణెమ్మ, ఎస్ఓసీ రవీంద్రనాథ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఎస్వో భాస్కరన్, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, డీటీఆర్వఎస్ఆర్ లక్ష్మినారాయణ, ఎఫ్ఎసీ ఉదయ్కుమార్, పీవీటీజీ అధికారి మణిధర్, మేనేజర్ ఆదినారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, ఇతర శాఖల సిబ్బంది బార్గవి, జోగారావు, చలపతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ సదస్సు కు తీన్మార్ మల్లన్న రాక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రెస్ క్లబ్ లో పొదకంటి రాంబాబు అధ్యక్షతన 42% బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది . ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ. ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 రెండు శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముండదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు . పసుపులేటి నాసరయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు . ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ రావుల తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తో పాటు రిటైర్ జస్టిస్




హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్లు యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు . జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని కోరారు . చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్కు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో టీవీ రాజు , పెళ్లూరి విజయ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఎమ్మెల్యే రాగమయి.

**ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

సత్తుపల్లి జూన్09( ప్రజా జ్యోతి).

అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.




సోమవారం పట్టణంలోని 6వ వార్డులో ఇటీవల మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు కు ఆమె శంకుస్థాపనలు చేశారు. ముందుగా లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి పూజలు చేసి, అనంతరం గడ్డపార పట్టుకొని ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇష్టపూర్తిగా కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నారని,ప్రజలు సంక్షేమం,అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. పార్టీ ఏర్పడి,ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తక్కువ కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందిస్తున్నామని,ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆమె తెలియజేశారు. అనంతరం జై బాపూ, జై సంవిధాన్ ,జై భీమ్ 6వ వార్డు ర్యాలీ చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేశారని, కొంతమంది వారి స్వార్థం కోసం రాజ్యాంగాన్ని సవరణ చేసే ఉద్దేశాలు ఉన్నాయని, దాని వలన నిరుపేదలకు నష్టం వాటిల్లుతుందని, రాజ్యాంగాన్ని మార్చుకుండా ఉండడంతో ఎంతోమందికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా, మానుకోట ప్రసాద్ గఫార్ రఫీ యునిస్ రామారావు షరీఫ్, చల్లగుండ్ల కృష్ణయ్య, తోట సుజలా రాణి, దూదిపాళ్ల రాంబాబు, కొప్పుల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 1077 టోల్ కంట్రోల్ నెంబర్ ఏర్పాటు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు.పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామని అన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామ స్థాయిలో ఆపద మిత్రలు, పంచాయతీ కార్యదర్శి, విద్యుత్, నీటి పారుదల శాఖ, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ లతో డిజాస్టర్ టీం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు, రాబోయే బుధవారం నాడు మాక్ డ్రిల్ వంటి కార్యక్రమం నిర్వహించి విపత్తు సమాచారం క్షేత్రస్థాయికు చేరుతుందో లేదో పరిశీలిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో గజ ఈతగాళ్ళను గుర్తించామని, మండలంలో అవసరమైన బోట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడుతున్నట్లు కలెక్టర్ అన్నారు.గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను, ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తిస్తున్నామని, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు నేరుగా జిల్లా కలెక్టరేట్ నుంచి కాంటాక్ట్ అవుతామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు అవసరమైన పరికరాలు, సేఫ్టి మేటిరియల్, ఇతర అంశాలపై సమాచారం అందిస్తే వాటిని అందుబాటులో పెడతామని తెలిపారు.విపత్తు సమయంలో వినియోగించే పరికరాలు ముందుగా వాడి మనకు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం సభ్యులు ఖమ్మం జిల్లాలో గతంలో అధికంగా వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కూడా కొంత అవగాహన కల్పించాలని అన్నారు.కొత్తగూడెం 6వ బెటాలియన్ అధికారి డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూలి 98 మంది వరకు రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ పట్ల శిక్షణ పొందారని, వీరికి అవసరమైన పరికరాలపై జాబితా అందిస్తామని అన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ , ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి. శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బ్రిటిష్ దౌర్జన్యాలను ఎదిరించిన వీర యోధుడు బిర్సా ముండా

భద్రాచలం టౌన్, జూన్ 9(ప్రజాజ్యోతి):

భద్రాచలం పట్టణం లో బిర్సా ముండా 125 వ వర్ధంతి ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా




రమాదేవి మహా జన సమితి రాష్ట్ర మహిళా కన్వీనర్ కంగాల రమణకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ బిర్సా ముండా యొక్క నాయకత్వం, అతి చిన్న వయసులో చేసిన గిరిజన ఉద్యమ సారధ్యన్నీ స్మరించుకున్నారు.19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటిపహార్,పఘోర• ండ్పఅటవి ప్రాంతాల్లో,పబ్రిటిషపకాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు 1897 లోనే పబ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించి బ్రిటిషర్లును గడగడ లాడించిన యోధుడినీ గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆదివాసీల కోసం పోరాటం చేసిన యోధులను ఎవరు కూడా మర్చిపోకుండా వారి ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు తరాలకు ఉద్యమ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి మంజుల, కృష్ణవేణి, వేణి, దీపిక, దుర్గారావు, కనక ,కామాక్షి, ఆదిలక్ష్మి, దుర్గ, దేవి, శృతి, సుజాత తదితరులు పాల్గొన్నారు..

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## - నిందితుల నుండి 5 తులాల బంగారం స్వాధీనం :డిఎస్పి నల్లపు లింగయ్య

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 09 (ప్రజా జ్యోతి): మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళాలు వేసిన ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని సోమవారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య నిందితుల వివరాలు






వెల్లడించారు. గత సంవత్సరం నవంబర్ 11 తేదీన మఖ్తల్ మండలం జక్లేర్ గ్రామంలో వివాహానికి హాజరై తిరిగి వచ్చే సరికి తాళం వేసిన ఇంట్లో ప్రాణం పగలకొట్టి 50 వేల రూపాయలు దొంగతనం జరిగింది అనే ఫిర్యాదుపై ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి కేసు నమోదు చేసుకుని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాలతో డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ,ఎస్సై క్రైమ్ పార్టీతో దర్యాప్తు మొదలుపెట్టిగా అదే తరుణంలో సోమవారం ఉదయం సీసీ ఫుటేజ్ లతోపాటు నారాయణపేట క్రాస్ రోడ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లాకు చెందిన వ్యక్తులుగా గుర్తించి పూర్తిస్థాయిలో విచారణ చేయగా వీరు అంతరాష్ట్ర నేరస్తులు అని తెలిసిందన్నారు. వీరు గత సంవత్సరం నవంబర్ 11 తేదీన ఒకే రోజు బైక్ పై తిరుగుతూ ఉమ్మడి జిల్లాలో మహబూబ్ నగర్,దేవరకద్ర, మరికల్, మఖ్తల్ లో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిసింది. తెలంగాణలోనే కాకుండా కర్ణాటక రాష్ట్రంలో కూడా దొంగతనాలకు పాల్పడ్డారని, అనేక కేసులలో ముద్దాయిలుగా ఉండి జైలు కూడా వెళ్లొచ్చారని వారి వద్ద నుండి 05 తులాల బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని వాటి విలువ సుమారు 4,50,000/- రూపాయలు ఉంటుందని డిఎస్పి తెలిపారు. ఈ ఇద్దరు నేరస్తులు దొంగతనం దొంగతనాల కేసులలో దొంగలుగా ఉన్న ఇద్దరినీ రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు.

దొంగతనం కేసులను ఛేదించిన వారిలో మక్తల్ సీఐ రాంలాల్ రాథోడ్, మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణ ఎస్సై నవీద్,క్రైమ్ పోలీసులు అశోక్, శ్రీకాంత్, నరేష్, శశి మొదలగు వారిని డీఎస్పీ అభినందించారు.

# బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

మొదటిపేజీ తరువాయి..

పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు. ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు విచారణ

మొదటిపేజీ తరువాయి..

పోలీస్‌స్టేషన్ విచారణ జరిగింది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పందిస్తున్నారా, ఏ మేరకు సమాధానాలు ఇచ్చారో తెలియాల్సి ఉంది. మొత్తానికి తెలంగాణ పాలిటిక్స్‌ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్



రావు సిట్ విచారణ ముగిసింది. సోమవారం విచారణకు వచ్చిన ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు విచారించారు. దాదాపు ఎనిమిది గంటల పాటు- కేసుకు సంబంధించిన ప్రశ్నలతో ప్రభాకర్ రావును ఉక్కిరి బిక్కిరి చేశారు. ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. మళ్లీ జూన్ 11న విచారణకు రావాలని ప్రభాకర్ రావును ఆదేశించారు సిట్ అధికారులు. మీరు, ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురు తరచుగా ఎందుకు భేటీ- అయ్యేవారు..? శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్ఐబీతో సంబంధాలే ఏంటి..? అని పోలీసులు ప్రభాకర్ రావును ప్రశ్నించారు. ప్రభాకర్ రావు మాత్రం తన అఫిడవిట్ లోని అంశాలనే తిరిగి చెప్పినట్లు- తెలిసింది. అసలు తనకు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధమే లేదని.. ఆధారాలు ఉంటే చూపించాలని ఇన్విస్టిగేషన్ ఆఫీసర్లనే ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు- ఆయనపై ఆరోపణలున్నాయి. ప్రభాకర్ రావు విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ బృందం భావిస్తోంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ట్యాపింగ్ జరిగిందనే అంశంపై, అలాగే ఎంతమంది రాజకీయ, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారనే కోణంలో సిట్ ఆయనను విచారించింది. గత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసిన వారి ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినట్లు- ప్రభాకర్ రావుపై ఆరోపణలున్నాయి.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ

నర్సంపేట, ప్రజాజ్యోతి భారత రాజ్యాంగాన్ని, వాటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ అన్నారు, సిపిఎం వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు 4వ రోజు సిపిఎం జిల్లా కార్యదర్శి సీ హెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ.. పెట్టుబడిదారీ సమాజంలో రాజ్యాంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య ఫలాలు సామాన్య పేదలకు అందలేదని, బడా బూర్జువా పెట్టుబడిదారులకు కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు స్వాతంత్ర ఫలాలు అందాయని పేర్కొన్నారు. వినాశకరమైన మతతత్వ రాజకీయాలతో విద్వేష శక్తులను రెచ్చగొడుతూ బిజెపి లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే దేశం, ఒకే మతం ఒకే పార్టీ గా మార్చి వేయడం చాలా బాధాకరమైన విషయమన్నారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్నీ కాపాడుకునేందుకు మనమందరం కృషి చేయాలని చెప్పారు. కులం పేరుతో దళితులపైన, దాడులు కొనసాగుతున్నాయని, అంటరానితనం ఇంకా నిర్మూలన కాలేదని, అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని, దానికోసం పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమవుతున్నారని, భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని




దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడంతో, రిజర్వేషన్ల ఉపయోగం లేకుండా పోతుందని, ప్రైవేటు రంగ సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లను కల్పిస్తే ఆ రిజర్వేషన్లను తొలగించే పనిని బిజెపి ప్రభుత్వం చేస్తుందని, ప్రభుత్వ విధానాలపై ఉ ద్యమించాలని అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని దాని సాధనకై ఉద్యమించాలని, రాజ్యాం గ నిర్మాత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో లిసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు,కొరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, ఆరూరి కుమార్, ఎండీ బషీర్, బోళ్ల సాంబయ్య, వి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# హొతి (కే) డబల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అప్పజెప్పాలి

## లబ్ధిదారులతో సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

## 20 రోజుల్లో ఇళ్ళను అప్పజెబుతామన్న తహసిల్దార్

## తహశీల్దార్ హామీతో ఆందోళన విరమణ

జహీరాబాద్, జూన్ 09( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో



హొతి (కే) నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు అప్పజెప్పలని, అప్పజెప్పక పోవడంతో పేదలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే అప్పజెప్పాలని సీపీఎం జహీరాబాద్ లో డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. తహసీల్దార్ లేక పోవడంతో ధర్నాను బైఠాయించి కొనసా గించడం జరిగింది. అంతకు ముందు లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ ముందు రోడ్ పై ధర్నా చేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ మాట్లాడుతూ పేదలు ఇల్లు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని రెండు సంవత్స రాలు అయిన ఇప్పటి వరకు ఇళ్ళ పట్టాలు ఇచ్చిన ఎందుకు అప్పజెప్పడం లేదని ఇళ్లను అప్పగించక పోవడంతో పేదలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని, అప్పచెప్ప కుంటే తామే లబ్ధిదారులతో ఇళ్లను ఆక్రమించి లబ్ధిదారులను ఉంచుతామని, అధికారులు ప్రభుత్వం అంత వరకు పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకు ముందు లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ముందు రోడ్డుపై బైఠాయించగా పోలీసులు తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. తాసిల్దార్ దశరథ్ ధర్నా వద్దకు వచ్చి 20 రోజుల్లో ఇళ్లను అప్పజెప్తామని, అందుకు చర్యలు తీసుకుంటా మని హామీ ఇవ్వడం జరిగింది. తాహసిల్దార్ హామీ మేరకు ధర్నాను విరమించడం జరిగింది. తహసీల్దార్ హామి నిల్పుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమొద్దీన్, బక్కన్న, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోదీ 11ఏళ్ల పాలన స్వర్ణయుగం

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం



ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశం లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉ గ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు. ఉ గ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

## కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీలు

మొదటిపేజీ తరువాయి..

రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు- వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ఎ÷-లాంట్లు-, పెట్రోల్ బంకులు ఏర్పాటు- చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలార్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు- పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత



యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు-, ప్లే స్కూల్లకు దీటు-గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిథిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు- వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల ధృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.

# ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే



మొదటిపేజీ తరువాయి..

విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉ ండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# అసంతృప్తి జ్వాలలు

మొదటిపేజీ తరువాయి..

పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహనికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

## గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

ఖమ్మం,జూన్9(ప్రజాజ్యోతి): గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్



గౌడ్‌ను బాలసాని లక్ష్మీ నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు-ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టు-కకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967